నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 21, ఫిబ్రవరి 2024 | 16 పేజీలు









## ప్రశాంతంగా ముగిసిన వైటిపిఎస్ ప్రజాభిప్రాయ సేకరణ

- 70శాతం ఉద్యోగాలు.. స్థానికులకే ఇవ్వాలి
- థర్మల్‌ప్లాంట్ ఏర్పాటుకు రెండో విడత ప్రజల సమ్మతి



16లో...



# ఒంటరి పోరుకు బీజేపీ సమాయత్తం



**విజయసంకల్పయాత్ర ప్రారంభం**

**మెజార్టీ స్థానాల గెలుపుపై దృష్టి**

**విస్తృతంగా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారం**

ప్రభాతవార్త, సూర్యాపేట : లోక్ సభ ఎన్నికల నోటిఫికేషన్ జారీ కానున్న నేపథ్యంలో వివిధ రాజకీయ పక్షాలు క్షేత్రస్థాయిలో ఎన్నికల కథన రంగంలోకి దూకేందుకు సమాయత్తం అవుతున్నారు. క్షేత్రస్థాయిలో రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో బీజేపీ, లోక్ సభ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసేందుకు సమాయత్తం అవుతుంది. మొదటి నుండి ఒంటరిగానే పోటీ చేస్తామని చెప్తూ వస్తున్నారు. అన్న ప్రకారం రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఒంటరి పోరు విషయమై స్పష్టత ఇవ్వడంతో క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు ఎన్నికలకు సమాయత్తమవుతున్నారు. జరగబోయే ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేసిన సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేసేందుకు ప్రణాళికలను రూపొందించుకున్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ఇంటింటికి ప్రచారం చేస్తున్న బీజేపీ పార్టీ శ్రేణులు లోక్ సభ ఎన్నికల్లో ఆదిపత్యం నిలుపుకునేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నారు.

2లో..

## మార్చి 18 నుంచి పదో తరగతి పరీక్షలు

**నోటిఫికేషన్ విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం**

నల్లగొండ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త: పదో తరగతి పబ్లిక్ పరీక్షలను మార్చి 18వ తేదీ నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు నిర్వహించేందుకు తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో భాగంగా విద్యార్థుల పరీక్షల టైంటేబుల్‌ను ప్రకటించింది. ఉదయం 9.30 గంటల నుంచి మద్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్ష జరగనుంది.

పరీక్షల టైంటేబుల్... ఈ కింది విధంగా ఉంది...

| తేదీ | సబ్జెక్టు | పరీక్షల సమయం |
|---|---|---|
| | ఫస్ట్ లాంగ్వేజ్ | 9.30 - 12.30 |
| 18.3.2024 | ఫస్ట్ లాంగ్వేజ్ పార్ట్1 | 9.30 - 12.50 |
| | ఫస్ట్ లాంగ్వేజ్ పార్ట్2 | |
| 19.3.2024 | సెకండ్ లాంగ్వేజ్ హిందీ | 9.30 - 12.30 |
| 21.3.2024 | థర్డ్ లాంగ్వేజ్ ఇంగ్లీష్ | 9.30 - 12.30 |
| 23.3.2024 | మేథమెటిక్స్ | 9.30 - 12.30 |
| 26.3.2024 | సైన్స్ (ఫిజిక్స్) | 9.30 - 11.00 |
| 28.3.2024 | సైన్స్ (బయాలజి) | 9.30 - 11.00 |
| 30.3.2024 | సోషల్ స్టడీస్ | 9.30 - 12.30 |
| 01.4.2024 | సంస్కృతం అండ్ అరబిక్ | 9.30 - 12.30 |
| 02.4.2024 | సంస్కృతం అండ్ అరబిక్ | 9.30 - 12.30 |



## గురుకులాల పని తీరుపై సమీక్షించండి: ఎమ్మెల్సీ కవిత

**అస్మిత కుటుంబ సభ్యులను పరామర్శించిన కవిత**



16లో...

## కోదాడ పట్టణ అభివృద్ధిపై మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి సమీక్ష

**కోదాడ పట్టణ అభివృద్ధికి నిధులు మంజూరు**



కోదాడ రూరల్, ఫిబ్రవరి20, ప్రభాతవార్త : కోదాడ పట్టణ అభివృద్ధి పనులపై భారీ నీటి పారుదల, సివిల్ సైప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి మంగళవారం హైదరాబాదులో మున్సిపల్ చూఇర్‌పర్సన్, అధికారులతో సమీక్ష సమావేశంలో నిర్వహించారు. పట్టణాభివృద్ధికి అవసరమైనన్ని నిధులు మంజూరు చేయిస్తానని, మంచి ప్రణాళికతో అభివృద్ధి చేయాలని మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, కమిషనర్ రమాదేవి, పబ్లిక్ హెల్త్ డీఈఈ రమాదేవిలు పాల్గొన్నారు.

## ఏసిబి వలలో మరో అవినీతి జలగ

- రూ. 5వేలు లంచం తీసుకుంటూ
- పట్టుబడిన పంచాయితీరాజ్
- ఏఈ రంగరాజు

16లో...

## హత్యాయత్నం కేసులో ముగ్గురికి మూడు సంవత్సరాల జైలు, రూ.5 వేల జరిమానా

16లో...

# ఒంటరి పోరుకు బీజేపీ సమాయత్తం

మొదటి పేజీ తరువాయి

కేంద్ర ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నారు. భారతీయ రాష్ట్ర సమితితో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని బీజేపీ అగ్రనాయకత్వం తేల్చి చెప్పడంతో కొంతకాలంగా వస్తున్న విమర్శలు, ఆరోపణలు పటాపంచలయ్యాయి. రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అవినీతి అక్రమాలు చోటుచేసుకోవడంతో సదరు అవినీతిని ఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం చేసి లబ్దిపొందేందుకు బీజేపీ ప్రయత్నిస్తుంది. బీఆర్ఎస్, బీజేపీ పొత్తు ఉంటుందని, ఎవరైనా మాట్లాడితే గట్టి సమాధానం ఇవ్వాలని తీవ్రంగా ప్రతిఘటించాలని బీజేపీ అగ్రనాయకత్వం పార్టీ శ్రేణులను ఆదేశించింది. దీంతో పార్టీ శ్రేణులు ఒంటరి పోరుకు సిద్ధమై ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను గెలిపించేందుకు కృషి చేస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో యాదాద్రి భువనగిరి, నల్లగొండ లోక్‌సభ స్థానాలపై బీజేపీ ప్రభుత్వం దృష్టి సారించింది. నోటిఫికేషన్ విడుదల అయ్యేనాటికి విజయ సంకల్పయాత్రను పూర్తిగావించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. మంగళవారం బీజేపీ విజయసంకల్పయాత్ర ప్రారంభం అయ్యింది. రాష్ట్రంలోని 17 ఎంపీ స్థానాల పరిధిలో 5,500ల కిలోమీటర్ల మేరకు విజయసంకల్పయాత్రను నిర్వహించేందుకు నిర్ణయించారు. బీజేపీ పార్టీ పార్లమెంటరీ బోర్డ్ తొలి సమావేశంలో ఎంపీ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులను ప్రకటించనున్నారు. కొమరంభీం జిల్లాలో విజయ సంకల్పయాత్ర ప్రారంభించారు. బాసరలోని సరస్వతి అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం యాత్రను ప్రారంభించారు. కృష్ణమ్మ విజయసంకల్పయాత్ర నల్లగొండ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో నిర్వహించనున్నారు. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, నల్లగొండ లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో 1,440 మీటర్ల మేర యాత్ర సాగనుంది. భాగ్యనగర్ విజయసంకల్పయాత్ర, యాదాద్రి భువనగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం యాత్రను ప్రారంభించనున్నారు. భువనగిరి, సికింద్రాబాద్, హైద్రాబాద్, మల్కాజ్‌గిరి, లోక్ సభ నియోజకవర్గాల పరిధిలో ఈ యాత్ర కొనసాగనుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని రెండు లోక్‌సభ నియోజకవర్గాల్లో ఈ యాత్రను నిర్వహించి పెద్ద ఎత్తున జనసమీకరణ చేసేందుకు పార్టీ నాయకులు హడావుడి చేస్తున్నారు. కార్యకర్తల్లో జోష్‌ను నింపేందుకు, ఎన్నికల్లో బీజేపీని గెలిపించేందుకు పార్టీ అగ్రనాయకత్వం పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతుంది. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యేనాటికి విజయ సంకల్పయాత్రను ముగించి ఎన్నికల కథన రంగంలోకి దూకనున్నారు.

# శూద్ర రాజ్య నిర్మాత చత్రపతి శివాజీ మహారాజ్



-ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**గుండాల,ఫిబ్రవరి20, ప్రభాతవార్త:** రామారం గ్రామంలో ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహ ప్రారంభోత్స వ కార్యక్రమానికి ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శివాజీ పోరాట పటిమను యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్నారని, యువత చెడు అలవాట్లకు గురికాకుండా వారి కలలను నెరవేర్చాలన్నారు. గ్రామాభివృద్ధిలో యువత కీలక పాత్ర పక్షించాలన్నారు. ఎన్నికలప్పుడే రాజకీయాలని, ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిన విధంగా గ్రామాన్ని దత్తత తీసుకొని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర నాయకులు జనగాం ఉపేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ద్యాపకృష్ణారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ లింగాల బిక్షం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలూరు రామ్‌రెడ్డి, గ్రామస్తులు మచ్చ నాగిరెడ్డి, లక్ష్మణ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మనోధైర్యాన్ని కోల్పోవద్దు



తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు

సావిత్రిభాయి, ఫూలేమాభేగంలను స్ఫూర్తిగా తీసుకోవాలి

రెండు కుటుంబాలకు న్యాయం జరిగేలా కమీషన్ కృషి

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**ప్రభాతవార్త సూర్యాపేట :** విద్యార్థులు మనోధైర్యంతో ఉండాలని, తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. మంగళవారం ఇమంపేటలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో కమీషన్ సభ్యులు జిల్లా శంకర్, కొంకటి లక్ష్మీనారాయణ, రాంబాబు, నాయక్‌లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రభుత్వం విద్యతో పాటు, షెడ్యూల్ కులాల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యతను ఇస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుపై ఏకగ్రతను పెంచుకోవాలని, ఎలాంటి ఒత్తిడికి లోనవ్వకుండా మనోధైర్యంతో ముందుకు సాగాలన్నారు. సమస్యలకు చావే కారణం కాకూడదని సమస్యలు ఉంటే టీచర్లకు, తల్లిదండ్రులకు తెలియజేసి సమస్యలను నివృత్తి చేసుకోవాలన్నారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే ఆధారపడి ఉంటుందని, ఇటీవల భువనగిరి, సూర్యాపేట జిల్లాలో జరిగిన సంఘటనలు యావత్తు తెలంగాణ దిగ్భ్రాంతి చెందిందని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా అన్ని



సంక్షేమ పాఠశాలలో పైలెట్ ప్రాజెక్టు చేపట్టి మానసిక నిపుణులచే విద్యార్థులకు మానసిక ఒత్తిడికి లోనవ్వకుండా తరగతులు చేపట్టే విధంగా కమీషన్ ప్రభుత్వానికి సిఫార్సు చేస్తుందని అన్నారు. రెండు కుటుంబాలకు ప్రభుత్వం తరుపున ఎక్స్‌గ్రేషియా, ఉద్యోగం అందేలా కమీషన్ సిఫార్సు చేస్తుందని స్పష్టం చేశారు. ముందుగా ఉపాధ్యాయులు, అధ్యాపకులతో సమావేశం అయ్యి జరిగిన సంఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి విద్యార్థులతో తరగతి గదిలోని వైష్ణవి, అస్మితలతోటి స్నేహితులు, తోటి విద్యార్థులతో కళాశాలలో ఏర్పాటు చేసిన పెర్సల్ కార్యక్రమం, తదుపరి సంఘటనలు విడివిడిగా అడిగి తెలుసుకున్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులు పరీక్ష సమయంలో మనో ధైర్యాన్ని కోల్పోకుండా తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు ఒత్తిడి పెంచవద్దని, స్నేహపూర్వంగా మెలిగి ప్రోత్సహించాలని సూచించారు. ముందుగా కొత్త వ్యవసాయ మార్కెట్ వసతి గృహంలో రాష్ట్ర ఎస్‌సీ, ఎస్‌టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులను మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్‌రావ్, ఎస్పీ రాహుల్ హెగ్డే కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రభుత్వానికి అందజేసిన ప్రాథమిక నివేదికతో పాటు, ప్రభుత్వం నియమించిన కమిటీ సభ్యుల వివరాలను అందజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎ.వెంకట్‌రెడ్డి, ఏఎస్పీ నాగేశ్వరావు, డీఎస్పీ రవి, ఆర్డీఓ కృష్ణయ్య, డీటీడీఓ శంకర్, ఎస్సీ వెల్ఫర్ అధికారిని లత, తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, ఆర్సీఓ అరుణ కుమారి, ఇంచార్జి ప్రిన్సిపాల్ శ్రీలత, కమిటీ సభ్యులు జ్యోతి పద్మ, ఓఎస్‌డీ ఉమ మహేశ్వరీ, డాక్టర్ అనిల్, డాక్టర్ స్రవంతి, కుల సంఘాల నాయకులు కోట గోపి, చిన్న శ్రీరాములు, బోడ శ్రీరాములు, నెమ్మది వెంకటేశ్వర్లు, నరసింహారావు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సంస్థ సేవలు అభినందనీయం




**మోటకొండూర్,ఫిబ్రవరి20, ప్రభాతవార్త:**రెడ్ క్రాస్ సంస్థ సేవలు అభినందనీయమని, గ్రామాలలో రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో వైద్య సేవలు విస్తరిస్తున్నట్లు డాక్టర్ విజయ్, డాక్టర్ జయశ్రీలు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని ఇక్కుర్తి గ్రామంలో రెడ్ క్రాస్ సంస్థ, మోటకొండూర్ పిహెచ్‌సి వైద్య బృందం ఆధ్వర్యంలో ఇక్కుర్తిలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 80 మందికి వివిధ రకాల పేషంట్స్‌ను చూసి మందులు అందజేసినట్లు తెలిపారు. వృద్ధులకు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. ఈ కార్యక్రమంలో డి.బాలాజీ, ఉపేందర్, స్పందన, రేణుక, మాజీ సర్పంచ్ అమరేందర్ రెడ్డి, విలేజ్ సెక్రటరీ మల్లేష్, ఏఎన్ఎం విజయరాణి, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.




# ఐబి కుంటలలో అక్రంగా చెట్లను నరికివేత



**రాజాపేట,ఫిబ్రవరి20, ప్రభాతవార్త:**

రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామ పరిధిలోని ఐబి కుంటలలో చెట్లను అక్రమంగా నరికి వేసినట్లు స్థానికులు ఫిర్యాదు చేశారు. మంగళవారం సంబంధిత అధికారికి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 10 లారీలకు పైగా చెట్ల నరికివేత కెట్టలు సరఫరాకు సిద్ధంగా ఉన్నట్లు రైతులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారితో ఫోన్‌లో మాట్లాడగా సరిగా స్పందించలేదు.

# 2024 జెఈఈ మెయిన్స్‌లో అర్హత సాధించిన మోడల్ స్కూల్ విద్యార్థిని భవ్యశ్రీ

**వలిగొండ,ఫిబ్రవరి20, ప్రభాతవార్త:**



మండలంలోని లోతుకుంట మోడల్ స్కూల్‌లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ చదువుతున్న భవ్యశ్రీ 2024 జేఈఈ మెయిన్స్‌లో అరహత సాధించిన సందర్భంగా మంగళవారం కళాశాలలో ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం ఆమెను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాము మాట్లాడుతూ.. అధ్యాపక బృందం, రోజు వారి తరగతులు నిర్వహణతో పాటు, కాంపిటేటివ్ పరీక్షలకు సిద్ధం కావడానికి గైడ్స్ ఇవ్వడం, విశాలమైన లైబ్రరీ, డిజిటల్ తరగతుల నిర్వహణ కారణం అని అన్నారు. విద్యార్థిని పి.భవనశ్రీ మాట్లాడుతూ.. జేఈఈ మెయిన్స్‌లో అర్హత సాధించడం సంతోషంగా ఉందని, నా ఈ విజయానికి అధ్యాపక బృందం మోటివేషన్ కారణమని అనానరు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కే.రమేష్, అనసూయ, ప్రవీణ్, పూర్ణ, సుస్మిత, కనకదుర్గ, పృధ్వీరాజ్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణమహోత్సవం

*హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20:*

హాలియా మున్సిపాలిటీలోని శ్రీశ్రీశ్రీ గోవిందమాంబదేవి సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 19వ వార్షికోత్సవ కళ్యాణ మహోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా తెల్లవారుజామున సుప్రభాత సేవ, గణపతి పూజ, పంచామృతాభిషేకం, విష్ణు సహస్రనామ పారాయణం, కళ్యాణ మూర్తులకుఅభిషేకం, బిందె తీర్థం, ఎదురుకోళ్ల తదితరకార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగవైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నం కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన భక్తులకు మహా అన్నదానకార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సాయంత్రం హాలియా పురవీధుల్లో కోలాటీలు, డప్పు వాయిద్యాల మధ్య స్వామి ఊరేగింపును వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో అలయ అధ్యక్షులు చెన్నోజు మోహనాచారి, ఉపాధ్యాక్షులు నారోజు సత్తయ్యచారి, కలకుంట్ల కోటాచారి, మేలోజు సత్యనారాయణ,



ప్రధాన కార్యదర్శులు బొడ్డుపల్లి శంకరాచారి, చేపూరికొండలు, వెంకటాచారి, అంజనేయ చారి, వెంకటాచారి, యల్లయ్యచారి, మురళిచారి, రవికుమార్ చారి, శ్రీనివాస్‌చారి, బ్రహ్మాచారి, వెంకన్న, రవిచారి, గౌరవ అధ్యక్షులు పురుషోత్తంచారి, నారాయణచారి, రాంచందర్, శంభయ్యచారి, సాగారాచారి, అలయ ప్రధాన అర్చకులు గొట్టిముక్కల నర్సింహాచార్యులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

: మున్సిపల్ చైర్మన్ రాజు



**చౌటుప్పల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** చౌటుప్పల్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. స్థానిక 14వ వార్డులో నూతనంగా చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ కాలువ నిర్మాణాలను ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులకు ప్రజలకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సందగళ్ల విజయ సతీష్‌గౌడ్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, సుర్వి నర్సింహాగౌడ్, వర్కాల రవి, శ్రీను, కాలనీ వాసులు తదితరులున్నారు.

## జుశ్రీకృష్ణ బీపీడీ కళాశాలలో బ్లాక్ లెవల్ స్పోర్ట్స్ మీట్

*హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20:*



ఫ్రెండ్స్ యూత్ క్లబ్ పైక నిడమనూరు అధ్వర్యంలో నెహ్రు యువజన కేంద్రం నల్లగొండ సౌజన్యంతో బాలుర, బాలికల అనుముల మండలం శ్రీకృష్ణ బీపీడీ కళాశాలలో బ్లాక్ లెవల్ స్పోర్ట్స్ మీట్‌ను మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా బాలుర, బాలికలకు కబడ్డీ, 100 మీటర్స్ రన్నింగ్ పోటీలను నిర్వహించారు. ఈపోటీల్లో బాలుర విభాగంలో మొదటి బహుమతి శ్రీకృష్ణ బీపీడీ కళాశాల, రెండవ బహుమతి ఫ్రెండ్స్ యూత్ క్లబ్ నిడమనూరు, బాలికల విభాగంలో మొదటి, రెండవ బహుమతులను శ్రీకృష్ణ బీపీడీ కళాశాల, 100 మీటర్స్ రన్నింగ్ బాలుర విభాగంలో మొదటి బహుమతి ఉదయ్, రెండవ బహుమతి అన్వేష్, బాలికల విభాగంలో మొదటి బహుమతి వనిత, రెండవ బహుమతి జానులు గెలుచుకున్నారు. బహుమతులను గెలుచుకున్న వారికి తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు రుద్రాక్షి నర్సింహా, రాష్ట్రనాయకులు షేక్‌యాదుల్లా బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో యూత్ క్లబ్ అధ్యక్షులు గొల్లపల్లి అఖిల్, కళాశాల ప్రిన్సిపాల్ కొండలు, శివ, హలీం, గొల్లపల్లి ప్రభాకర్, శ్రీనాథ్, రాజేష్, ఉదయ్, హేమ, జున్ను, అనూష తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశలోనే లక్ష్యం నిర్దేశించుకోవాలి

*హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20:*



విద్యార్థి దశలోనే లక్ష్యం నిర్దేశించుకోవాలని, అందుకు తగిన ప్రణాళిక తయారు చేసుకోవాలని వ్యక్తిత్వ వికాస నిపుణులు వేణుగోపాల్‌రెడ్డి సూచించారు. మంగళవారం హాలియా మున్సిపాలిటీలోని వీఎస్ఆర్ పాఠశాలలో మోటివేషనల్ స్పీక్‌ను ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా సాధన, ప్రేరణ, ఏకాగ్రత తదితర అంశాలపై సూచనలు చేశారు. చిన్నతనం నుంచేకష్టపడి చదవాలని, తమకు ఇష్టమైన రంగాన్ని ఎంచుకొని రాణించాలన్నారు. బట్టి విధానంత కాకుండా అవగాహనతో చదవాలని విద్యార్థులకు సూచించారు. కార్య క్రమంలో ప్రిన్సిపాల్ శివర్ల వెంకటయ్య, ఉపాధ్యాయులు సునీల్ కుమార్, సాయిరాంరెడ్డి, జానయ్య, సాయికుమార్, నాగయ్య, జ్యోతి, అశ్విని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బొర్రోళ్లగూడెం స్టేజి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

*చౌటుప్పల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామ పరిధిలోని బొర్రోళ్ల గూడెం స్టేజి వద్ద హైదరాబాద్-విజయవాడ ప్రధాన జాతీయ రహదారిపై సోమవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.క్రిష్ణా జిల్లాకు చెందిన మహేందర్ వ్యాపారం చేసుకుంటూ నిజాం పేటలో నివాసం ఉంటున్నాడు. తన భార్య దివ్య, కుమారుడు భార్గవ్‌తో పాటు నరేష్ అతడి భార్య మౌనిక, కుమార్తె నిఖితలతో టిఎస్08హెచ్‌సి 8727 కియా కారులో హైదరాబాద్‌కు వస్తున్నారు. బొర్రోళ్లగూడెం స్టేజి సమీపంలోకి రాగానే ముందు వెళ్తున్న లారీని వెనుకనుంచి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఆరుగురికి గాయాలు కాగా అందులో ఒక పాప పరిస్థితి విషమంగా ఉంది. విషయం తెలుసుకున్న వెంటనే పోలీసులు చికిత్స నిమిత్తం హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు ధర్యాప్తు జరుపుతున్నారు.

## శివాలయంలో సాక్షి గణపతి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు

*చౌటుప్పల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని వలిగొండ రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న శివాలయంలో మంగళవారం మహా పడిపూజను కన్నుల పండుగగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చి ఓం నమో శివాయ అంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వి నర్సింహా, శివ స్వాములు కుక్కల నర్సింహా, గురుస్వామి ఆదిమూలం శంకర్, జాలు శంకరయ్య, బీమగోని శ్రీరాములు, వీరమల్ల దాసు, నర్సింహా, సురేందర్, సదానంద వెంకన్న, మధు, సాయి, గజేంద్ర, రాజు, సాయి, విగ్నేష్, భాను, అర్చకులు సంతోష్‌కుమార్, శివ, చెవ్వగోని వెంకటేశం తదితరులున్నారు.

## సంక్షేమం పేరుతో ప్రజా ధనాన్ని లూటీ చేసిన బిఆర్ఎస్

: రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అయిలయ్య యాదవ్



**చౌటుప్పల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** తెలంగాణ ముసుగులో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమం పేరుతో దొరల పాలన సాగించి ప్రజా ధనాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం లూటీ చేసిందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి అయిలయ్య యాదవ్ ఆరోపించారు. మంగళవారం ఆయన టిడిపి కార్యా లయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను నమ్మి పదేళ్ల పాటు అధికారం కట్టబెడితే ప్రజా సంపదను పూర్తిగా కొల్లగొట్టాడన్నారు. దళిత బంధు, గొర్రెల పంపిణీ, ముఖ్యమంత్రి సహాయ నిధి, గిరిజన, బిసి సంక్షేమ ఇలా అనేక సంక్షేమ పథకాల పేర ప్రజల సొమ్మును దోచుకున్నాడన్నారు. బిఆర్ఎస్ నాయకుల పట్ల ప్రజలకు చులకన భావం ఏర్పడిందన్నారు. ఈ సమావేశంలో టిడిపి మండల అధ్యక్షులు ఎండి.హన్నుబాయి, సిలువేరు నర్సింహా, నల్ల పర్వతాలు, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, ఎండి.వహీద్, తడక కోటేశ్వర్, సుంకరి జంగయ్య, పబ్బతి గోపాల్, గుర్రం నర్సింహా, చిన్నం కృష్ణ తదితరులున్నారు.

## రాష్ట్రస్థాయి అవార్డు పొందిన ది స్టాండర్డ్ స్కూల్ విద్యార్థులు

*నాగార్జునసాగర్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:*



ఫిబ్రవరి 20 విద్యార్థుల ఒలంపియాడ్ నిర్వహించిన పోటీ పరీక్షలో పైలాన్ కాలనీ ది స్టాండర్డ్ స్కూల్ విద్యార్థులు ఒక రాష్ట్రస్థాయి అవార్డు, జిల్లాస్థాయి అవార్డులు ఇద్దరు పొందగా మిగతా 8 మంది విద్యార్థులు వివిధ కేటగిరీలో అవార్డులు పొందారని నాగార్జునసాగర్ ది స్టాండర్డ్ స్కూల్ కరస్పాండెంట్ చంద్రశేఖర్ రావు తెలిపారు. మంగళవారము ది స్టాండర్డ్ స్కూల్ నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత స్థితికి ఎదిగేలా కృషి చేస్తామని వారిలో ఉన్న సృజనాత్మకత పెంపొందించేలా ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కేవలం విద్యార్థులకు పరీక్షల సిలబసే కాకుండా పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తున్నామని అన్నారు. బిసి గురుకులాలు నవోదయ వంటి పోటీలకు విద్యార్థులకు ఉచిత తర్ఫీ ఇస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పదోన్నతులు పొందిన వారికి అభినందనలు

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:*

నార్కట్‌పల్లి రక్షక భట నిలయంలో పని చేస్తున్న సురేందర్, నర్సింహారెడ్డిలకు ఏఎస్ఐలుగా ఉద్యోగోన్నతి పొందిన శుభ సందర్భంగా వారికి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్ము యాదయ్య .

# ఇంటర్మీడియట్, 10వ తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ చర్యలు

**-ఆర్డీవో సూర్యనారాయణ**

*మునగాల, ఫిబ్రవరి20, (ప్రభాతవార్త) :*

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఫిబ్రవరి 28 నుండి నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షలు, మార్చి 18 నుండి ఏప్రిల్ 2 వరకు పదవ తరగతి వార్షిక పరీక్షలు నిర్వహించనున్న దృశ్య మునగాల మండల వ్యాప్తంగా అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పరీక్షా కేంద్రాల వద్ద పకడ్బందీ చర్యలు తీసుకుంటూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఇంటర్మీడియట్, పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు క్షేత్రస్థాయిలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం నందు ప్రభుత్వ శాఖల అధికారులతో నిర్వహించిన పరీక్షల నిర్వహణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంలో పదవ తరగతి వార్షిక పరీక్ష



కేంద్రాలుగా జిల్లా పరిషత్ పాఠశాల, ప్రజ్ఞ హై స్కూల్ నందు రెండు కేంద్రాలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో తహసిల్దార్ ఆంజనేయులు, డాక్టర్ శ్రీశైలం, ప్రధానోపాధ్యాయులు సీతారామరాజు, వీరబాబు, రాములు, నాగరాజు, రమేష్, ఎంపీఓ భూపాల్ రెడ్డి, ఎలక్ట్రిసిటీ లైన్మెన్ వెంకటరెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కోదాడ



## కాజ్వే నిర్మాణానికై సర్వే

*నడిగూడెం, ఫిబ్రవరి20, (ప్రభాతవార్త) :*

మండలంలోని రత్నవరం గ్రామ వెలుపల అలుగుపై ఉన్న కాజ్వే దెబ్బతినడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. నిత్యం సదరు కాజ్వే ద్వారా వందలాది వాహనాలు ప్రయాణిస్తుంటాయి. కాజ్వే దెబ్బతినడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. తాజా మాజీ సర్పంచ్ పగడాల పద్మాప్రభాకర్‌రెడ్డి, పలువురు నాయకులు రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి విన్నవించారు. నిధులు మంజూరు చేయాలని విన్నవించగా, స్పందించిన మంత్రి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ వేసవిలో కాజ్వే నిర్మాణానికి గాను ఆర్ అండ్ బీ అధికారులు సర్వే నిర్వహించారు. సర్వే అనంతరం ప్రభుత్వానికి నివేదిక పంపితే నిధులు మంజూరు చేయనున్నారు. నిధులు విడుదల కాగానే కాజ్వే నిర్మాణ పనులు చేపట్టనున్నారు. ప్రస్తుతం కాజ్వేపై పలు చోట్ల గుంటలు పడి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. దీంతో నిధులు మంజూరు కాగానే పనులు చేపడితే ప్రజల ఇబ్బందులు తొలగనున్నాయి.

## జిల్లా సదస్సును జయప్రదం చేయాలి

*కోదాడ రూరల్,ఫిబ్రవరి20, (ప్రభాతవార్త) :*



ఈనెల 27న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే మాదిగ ఉప కులాల జిల్లా సదస్సును జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ కోదాడ మండల అధ్యక్షులు నారకట్ల ప్రసాద్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని ద్వారకుంట గ్రామంలో జిల్లా సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బొల్లె పోగు స్వామి, మరియదాసు, అనిల్, మొలుగూరి బ్రహ్మం, మహేష్, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం

*కోదాడ రూరల్,ఫిబ్రవరి20, (ప్రభాతవార్త) :*



పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో కొలువై ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దాతలు తెల్ల జయశంకర్, స్వాతి, పెనుగొండ వెంకటేశ్వర్లు, కస్తూరి, బొల్ల ఫణీంద్ర, సౌందర్య, నీలేష్, రాంబాబుల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని దాతలు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, ఆలయ సెక్రటరీ కోట తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ మెడికేర్ యూనిట్

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త)*

అందరికీ ఆరోగ్యం అనే నినాదంతో ఇండియన్ రెడ్‌క్రాస్ నల్లగొండ బ్రాంచి వారి సహకారంతో జిల్లా రెడ్ క్రాస్ సంఘం మంగళవారం మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో మొబైల్ మెడికేర్ యూనిట్ ను ఏర్పాటు చేశారు.గ్రామ ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో 60 ఏళ్ళు పై బడిన వృద్ధులకు జిల్లా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ డా॥పుల్లారావు, డా॥ఆకుల శశిధర్, జనరల్ ఫిజిషియన్ మరియు రెడ్ క్రాస్ మెడికల్ ఆఫీసర్ డా॥రాములు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి విటమిన్, కాలుష్యం టాబ్లెట్స్, చుక్కల మందులతో పాటు ఆరోగ్యపరంగా తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు.

## ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*కోదాడ రూరల్,ఫిబ్రవరి20, (ప్రభాతవార్త) :*




పట్టణంలోని ఎంఎస్ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ విద్యా సంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ టి.రంగారావు, అధ్యాపకులు పి.గంగాధర్, వీరాస్వామి, సునీత, మమత, నాగార్జున, పాషా, శ్రీనివాస్, విజయ భాస్కర్, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

## మేడారం జాతరకు సెలవులు ఇవ్వాలని మనవి

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త)*



మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా మహాత్మాగాంధి విశ్వవిద్యాలయంకి మూడు రోజులు సెలవులు ప్రకటించాలని రిజిస్ట్రార్ అఉవాల రవిని కలిసి మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు ఆదివాసీ విద్యార్థి సంఘం నాయకులు.

## పెండింగ్ పనులను పూర్తి చేయాలి : ఎంపిపి

**కట్టంగూర్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** మండలకేంద్రంలోని స్మశానవాటికను మంగళవారం ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య మండలంలోని అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ స్మశాన వాటికలో అసంపూర్తిగా ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పరిశీలించిన వారిలో ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాష్, ఎంపిఓ అబ్రహం, పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్‌గౌడ్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ నిర్ణయం చారిత్రాత్మకం

*నడిగూడెం, ఫిబ్రవరి20, (ప్రభాతవార్త) :*

బీసీ కులగణనను చేపట్టేందుకు ప్రభుత్వం రాష్ట్ర శాసనసభలో ఆమోదించడం చారిత్రాత్మక నిర్ణయమని బీసీ సంక్షేమ సంఘం, మహిళా విభాగం కోదాడ నియోజకవర్గ అధ్యక్షురాలు మండవ నాగమణి అన్నారు. మంగళవారం ఆమె స్థానికంగా మాట్లాడుతూ .. 1931లో కులగణనను చేపట్టారని ఆ తరువాత ఏ ప్రభుత్వం కూడా కులగణనను చేపట్టలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షణీయమని అన్నారు. బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు చేసినప్పటికీ ప్రభుత్వాలు స్పందించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రాగానే కులగణనకు అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మాణం చేసిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌ను రూపొందించి బీసీలకు రాజకీయ రిజర్వేషన్‌లతో పాటు ఆర్థిక పరమైన స్వాలంబన చేకూర్చాలని నాగమణి కోరారు.

## అనంతగిరిలో రూ.70 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు ప్రారంభం

*అనంతగిరి, ఫిబ్రవరి20, (ప్రభాతవార్త) :*



మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకం కింద రూ.70లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు దేగ కొండయ్య పుల్లారెడ్డి, బాబు నాయక్, ఈదుల కృష్ణయ్య, దేగ శ్రీను, అంతయ్య, అధికారులు స్పెషల్ ఆఫీసర్ డీటీ శ్రీధర్, డాక్టర్ రంజిత్ రెడ్డి, కార్యదర్శి అజ్మత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 108 పర్యాయాలు హనుమాన్ చాలీసా పారాయణం

*అనంతగిరి, ఫిబ్రవరి20, (ప్రభాతవార్త) :*

మంగళవారం అనంతగిరి బీసీ కాలనీలో ఉన్న ప్రసన్న ఆంజనేయ స్వామి సన్నిధిలో 108 పర్యాయాలు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. ఖమ్మం వనం సూర్యం ఆధ్వర్యంలో శ్రీ అవధూతేంద్ర భక్త మండలి వారి గాత్ర సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొండపల్లి వాసు, మాజీ సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వర్‌రావు, దేగ కొండయ్య, పందిరి వీరయ్య, ఈదుల యాదగిరి, సంగబోయిన ఉపేందర్, గాదం లింగయ్య, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగివుండాలి

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

కట్టంగూర్,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగివుండాలని, దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. మంగళ వారం మండలకేంద్రంలోని ఇందిరమ్మకాలనీలో మాజీ ఎంపిటిసి అయిత గోని ఝాన్సీనర్సింహగౌడ్ స్వగృహంలో నిర్వహించిన యల్లమ్మ అమ్మవారి పండుగకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ కార్య క్రమంలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య,మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, మిట్టపల్లి శివశంకర్, రెడ్డిపల్లి వీరస్వామి, గుండు పరమేష్‌గౌడ్, గోశిక అంజన్‌కుమార్, సోమగాని రామకృష్ణ గౌడ్, బొమ్మగాని మహేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈసంద ర్భంగా కాంగ్రెస్‌పార్టీ కార్యకర్త బొమ్మగాని మహేష్‌గౌడ్ దంపతులు ఎమ్మెల్యే వీరేశానికి వెంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని అందజేసి సన్మానించారు.

## ఆసుపత్రి నిర్మాణంతో ప్రజలకు మెరుగైన వసతులు

### ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య



**కట్టంగూర్, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త:** మండలకేంద్రంలో నూతనంగా నిర్మాణం చేస్తున్న ప్రజా ఆరోగ్య కేంద్ర భవనాన్ని పనుల యొక్క పురోగతిని ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య మంగళవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో భవనాన్ని ప్రారంభోత్సవం చేసుకున్న తర్వాత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని, ప్రభుత్వం ప్రజల యొక్క ఆరోగ్యం ముఖ్యమని మండలంలోని ప్రజలకు అందరికీ అందుబాటులో అన్ని వసతులతో ఉండే విధంగా నిర్మాణం చేయడం సంతోషకరమన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాష్, ఎంపిఓ అబ్రహం, క్లాస్1 కాంట్రాక్టర్ కక్కిరేణి వెంకటేశ్వర్లుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కాలర్ షిప్‌ల పంపిణీ

మోటకొండూర్,ఫిబ్రవరి20, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువు తున్నటువంటి విద్యార్థులకు శ్రీరామ్ ఫైనాన్స్ సంస్థ ఆధ్వర్యంలో స్టూడెంట్స్ స్కాలర్షిప్ పొందిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేతిరెడ్డి రఘురాంరెడ్డి, అమీర్‌పేట్ బ్రాంచ్ మేనేజర్ అనంతుల శోభన్ రెడ్డి చేతుల మీదుగా 17 మంది విద్యార్థులకు రూ.3వేలు చొప్పున స్కాలర్ షిప్‌లు అందజేశారు. ఈ స్కాలర్ షిప్‌లను 8 నుండి 10వ తరగతి వరకు విద్యార్థు లకు రూ.3వేలు చొప్పున, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరానికి రూ.5వేలు చొప్పున పంపిణీ చచేస్తున్నట్లు అనంతుల శోభన్ రెడ్డి తెలిపారు. పేద విద్యార్థులకు ఉన్నత చదువులకు స్కాలర్‌షిప్‌లు ఉపయోగ పడుతాయని, స్కాలర్ షిప్‌ల కోసం కృషి చేసిన పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు. స్కాలర్షిప్ రావడానికి తన వంతు కృషి చేసిన అనంతుల శోభన్ రెడ్డిని పాఠశాల యాజమాన్యం తరపున సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ విడుదల చేయాలని ధర్నా

నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:



రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏబివిపి ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబివిపి జిల్లా కన్వీనర్ ఆవుల సంపత్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ఫీజు రియింబర్స్ మెంట్ స్కాలర్‌షిప్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను ఇవ్వకపోవడం వలన విద్యార్థులను విద్యకు దూరం చేయడమేనని విమర్శించారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఫీజు రియింబర్స్‌మెంట్ ఉపకార వేతనాలు విడుదల చేయక పోవడంతో ప్రైవేట్ ఇంజనీరింగ్ డిగ్రీ కళాశాల యాజమాన్యాలు విద్యార్థులను జలగలాగ పీడిస్తూ, మానసిక క్షోభకు గురి చేస్తున్నారని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సిఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మొట్టమొదటగా స్కాలర్‌షిప్ మరియు ఫీజు రియింబర్స్ మెంట్ విడుదల చేస్తానని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి తన మొద్దునిద్ర వీడి విద్యార్థులకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థులను చదువుకు దూరం కాకుండా చూడాలని పేర్కొన్నారు. విద్యార్థులకు న్యాయం చేసేంత వరకు ఏబివిపి పోరాడుతుంది అని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అల్లి సింధు, నగర్ కార్యదర్శి నాంపెల్లి మధు, నగర సంయుక్త కార్యదర్శి బండారు వేణు, జోనల్ ఇంచార్జిలు, శివాజీ, శ్రీనందిని కార్యకర్తలు శంకర్, శివ, అనిత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా శ్రీలక్ష్మీనారాయణస్వామి కల్యాణం..

కట్టంగూర్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



మండలకేంద్రంలో వేంచేసియున్న శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో మంగళవారం స్వామి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా కమనీయంగా నిర్వహించారు. శ్రీశ్రీశ్రీలక్ష్మీనారాయణస్వామి కల్యాణ మహోత్సవంలో భాగంగా గత అయిదు రోజులుగా కార్యక్రమాలు జరుగు తుండగా మంగళవారం కల్యాణ మహోత్సవం అంగరంగవైభవంగా జరిగింది. ఏకాదశి సందర్భంగా స్వామివారికి అభిషేకం, కల్యాణమండలస్థాపన, పందిరిపూజ,



గోపూజ, శ్రీలక్ష్మీనారాయణస్వామి పారాయాణం, అనంతరం ఉత్సవ మూర్తులకు పంచామృతాభిషేకం, వడిబియ్యం కలుపుట,స్వామివారికి ఎదు ర్కోళ్లు, సాయంత్రం గరుడ ముద్ద వేయుట, అనంతరం స్వామి కల్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కల్యాణ మహోత్సవం లో బుడిగె సైదులుఅనూష, గుండు వెంకన్నస్వరూప దంపతులు పాల్గొ న్నారు. అనంతరం తీర్థప్రసాద వితరణ నిర్వహించి అన్నదానం నిర్వహించారు. జడ్పీటిసి తరాల బలరామ్ దంపతులు అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రెడ్డిపల్లి మనోహర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్ది బాలనర్సింహగౌడ్,అంతటి శ్రీను,కాపుగంటి గోపి,మీలా వేణుమాధవ్, ఓరుగంటి రమేష్,కోమటి భాస్కర్,గుండు వెంకన్న,రెడ్డిపల్లి సైదులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి ఉచ్చతర్ శిక్ష అభియాన్ ప్రారంభోత్సవం

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త




దేశవ్యాప్తంగా ఉన్న రాష్ట్ర విశ్వవిద్యాలయాలకు అధునాతన సదుపాయాలను మెరుగుపరచడంలో భాగంగా ఆర్థిక సహకారం అందించడానికి ప్రధాన మంత్రి ఉచ్చతర్ శిక్షా అభియాన్ కార్యక్రమాన్ని ప్రదాని మోదీ వర్చువల్ విధానంలో ప్రారంభించగా ఈ కార్యక్రమంలో మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం అధికారులు, విద్యార్థులు పాల్గొని ప్రధాని సందేశాన్ని ఆలకించారు.ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి గోపాల్ రెడ్డి కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖకు కృతజ్ఞతలు తెలిపి మాట్లాడారు.రాబోవు రోజుల్లో విద్యార్థులకు మరిన్ని సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజిస్ట్రార్ అల్వాల రవి, పాలకమండలి సభ్యులు బోయపల్లి కృష్ణారెడ్డి, శ్రీలక్ష్మి, కె.అరుణప్రియ, ప్రేమ్ సాగర్, మద్దిలేటి, సురేష్ రెడ్డి, ప్రశాంతి , మిరియాల రమేష్, దోమల రమేశ్ వివిధ కళాశాలల ప్రిని ్సపాళ్ళు, అధికారులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతికి పాల్పడిన జూలూరు పిఏసిఎస్ చైర్మన్‌పై చర్యలు తీసుకోవాలి

భూదాన్ పోచంపల్లి,ఫిబ్రవరి20, ప్రభాతవార్త:

మండలంలోని జూలురు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో అవినీతికి పాల్పడ్డ చైర్మన్, సీఈఓపై సమగ్ర విచారణ చేపట్టాలని సంఘ మాజీ డైరెక్టర్లు బొబ్బల బాలకృష్ణారెడ్డి, గట్టు రామ్ రెడ్డి, పాటి బుచ్చిరెడ్డి, వాకిట మల్లారెడ్డిలు డిమాండ్ చేశారు. మంగళవారం డిసిఓ ప్రవీణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జూలూరు సొసైటీలో 44లక్షల మేరకు అవినీతి అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఎరువులు అమ్మకాలు ధాన్యం కొనుగోలుపై వచ్చే కమిషన్లను గుట్టు చప్పుడు కాకుండా కాజేస్తున్న వారిపై సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని, ఈ విషయమై పలుసార్లు ప్రజాప్రతినిధులు, అధికారులకు వినతిపత్రాలు అందజేశామని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారినా అవినీతికి పాల్పడు తున్న వారిపై న్యాయ విచారణ జరిపించి నిధులను రికవరీ చేయాలని వారు డిమాండ్ చేశారు. వారితో పాటు మాజీ డైరెక్టర్లు ఫకీరు జంగారెడ్డి, ఉడతల జంగయ్య, భారతమ్మ, పొన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



# గాంధీజిలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

...అబ్బురపరిచిన విద్యార్థులు

**చండూరు,20ఫిబ్రవరి,ప్రభాతవార్త:** చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని గాంధీజి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ముఖ్యమంత్రిగా,వివిధ శాఖల మంత్రులుగా, ప్రజా ప్రతినిధులుగా,అధికారులుగా వ్యవహరిస్తూ తమ పాత్రలకు వన్నె తెచ్చారు. ముఖ్యంగా చండూరు పట్టణంలో కాన్వాయితో ముఖ్యమంత్రిగా వ్యవహరించిన విద్యార్థి సిహెచ్ శ్రవణ్ పర్యటించడం, మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించడం,ప్రసంగం వంటి కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి.ఎమ్మెల్యేగా కె.సాయిరాం, కరస్పాండెంట్‌గా ఎం.చందన,డిఈవోగా ఎం.శ్రీ తేజస్విని, ఎస్పీగాఎస్. కావ్యశ్రీ, కలెక్టర్‌గా నిహారిక, కరస్పాండెంట్‌గా ఎం.చందన,ప్రిన్సిపాల్‌గా అభినవ్ కుమార్, మంత్రులుగా కె.శివ ప్రసాద్, ఎ.శివచరణ్ తేజ, జె.హేమలత, వి.దీక్షితలు తమ పాత్రలను అద్భుతంగా పోషించారు.



అనంతరం పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న విద్యార్థులంతా మాట్లాడుతూ తమ అనుభవాలను భవిష్యత్తు లక్ష్యాలను వివరించారు. తదుపరి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు,గాంధీజి విద్యాసంస్థల చైర్మన్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్స్ చెరుపల్లి రామయ్య, సత్యనారాయణ మూర్తి,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మునుగోడు వార్త

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్రిగూడ,20ఫిబ్రవరి,ప్రభాతవార్త:** మండలంలోని ఇందుర్తి మేటి చందాపురం గ్రామానికి చెందిన మహ్మద్ ఫరీనా బేగం గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. సమాచారం తెలుసుకున్న బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్ ఫరీనా బేగం పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం వారి కుటుంబానికి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు ఐతగోని అశోక్ గౌడ్,రఘుగౌడ్, మహ్మద్ మహబూబ్, మౌలాలి, యాసిన్ హుస్సేన్,యూసఫ్,అక్రం అజ్జు,తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల సమయానుకూలంగా బస్సులను నడపాలి

..ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్

**చండూరు,20ఫిబ్రవరి,ప్రభాతవార్త:** విద్యార్థుల సమయానికి అనుకూలంగా బస్సుల సంఖ్య పెంచి నడపాలని ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్‌నాయకులు లెనిన్, గడ్డం నవీన్‌లు అన్నారు. మంగళవారం కొండాపురంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినిలతో కలిసి రాస్తారోకో నిర్వహించి మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలకు వెళ్లే సమయంలో ఉదయం బస్సులు రాకపోవడంతో వారు మండుటెండలో కాలినడకన పాఠశాలకు వెళ్లడానికి బయలుదేరారని, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సాధికారతకోసం మహాలక్ష్మి ఫ్రీ బస్సుల పథకాన్ని ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమే అయినప్పటికీ విద్యార్థులకు పరీక్షల సమయంలో బస్సులు లేక ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ఇలాంటి సమయంలో ప్రభుత్వ



పాఠశాలలకు వెళ్లి చదివే విద్యార్థుల సంఖ్య తగ్గి ప్రభుత్వ పాఠశాలలు మూతపడే ప్రమాదం ఉందని, ఇప్పటికైనా విద్యార్థులు సమయానికి పాఠశాలకు చేరుకునేలా వారికి సమయానుకూలంగా బస్సులు నడపాలని ఆర్టీసి అధికారులను ,ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేనిఎడల విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతుబంధు విడుదల చేయాలి

...బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్

**మర్రిగూడ,20ఫిబ్రవరి,ప్రభాతవార్త:** తక్షణమే రైతు బంధు విడుదల చేయాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ ఎన్ని ఎకరాలకు నిధులు ఇస్తారో స్పష్టం చేయాలని అన్నారు. ఇప్పటివరకు 3 ఎకరాలకు మాత్రమే రైతు బంధు డబ్బులు అకౌంట్‌లో వద్దాయని, అంతకంటే ఎక్కువ ఉన్న రైతులకు డబ్బులు రాలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.డిసెంబర్ నెలలో



రావాల్సిన నిధులు ఇప్పటివరకు రైతులకు అందలేదని,పోలాలు నాట్లు వేసే సమయానికి ఈ నిధులు రైతులకు ఎంతో అవసరమవుతాయని ,కెసిఆర్ ప్రభుత్వంలో 2023 ఆగష్టు నాటికి మొత్తం రైతుబంధు పథకం ద్వారా 72,910కోట్ల నిధులు రైతులకు పెట్టుబడి సాయంగా అందాయని,సమయానికి రైతుల అకౌంట్‌లో జమ అయ్యాయని ఆయన తెలిపారు.

## పారిశుధ్య కార్మికుల ధర్నా


**చండూరు,20ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



చండూరు మున్సిపాలిటీలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు గత నాలుగు నెలల నుంచి వేతనాలు అందక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వేతనాలు చెల్లించాలని మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. వేతనాలు అందక కుటుంబ పోషణ భారంగా మారిందని,పస్తులు ఉండాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు మొగుదాల వెంకన్నగౌడ్,వెంకన్న,కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

## అస్తవ్యస్తమైన రోడ్లతో అగచాట్లు

**చండూరు,20ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



చండూరు మున్సిపాలిటీ మెయిన్‌రోడ్ విస్తరణ అంటూ 2023 ఉప ఎన్నికల సందర్భంగా పనులు మొదలుపెట్టి రోడ్డును తవ్వారు.మోరీలను కట్టారు.రోడ్డు పూర్తి కాలేదు.దీంతో డ్రైనేజిలలోని నీరు బయటికి వెళ్లక దుర్వాసనతో,అసంపూర్తిగా ఉన్న రోడ్ల నిర్మాణంతో దుమ్ముధూళితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణదారులో మురికి కాలువలతో ఇబ్బంది పడుతూ ఉండటమేకాకుండా షాపులలో ఉండే వస్తువులపై దుమ్ము చేరుతుండంతో క్రయవిక్రయాలకు ఆటంకం కలుగుతుందేమోనని ఆందోళన చెందుతున్నారు.ఈ సమస్యపై గాంధీజీ సేవా సమితి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో అధికారులకు సమస్యలను జిఎస్ఎస్ కమిటి అధ్యక్షులు,ఉపాధ్యక్షులు గండూరి నరసింహ ముదిరాజ్, ఎండి రఫీ,వివరించారు.త్వరితగతిన పనులు చేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలని కోరారు. సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం ప్రయత్నిస్తామని అధికారులు తెలిపారన్నారు.

## ఫించన్లు మంజూరు చేయాలని తహసీల్దార్‌కు వినతి

**మర్రిగూడ,20ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



మండలంలోని అర్హత కలిగిన వారికి ఫించన్లు మంజూరు చేయాలని మర్రిగూడ మండల సిపిఎం పార్టీ మండల కమిటి ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ బక్క శ్రీనివాసులుకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ మండలంలో వివిధ గ్రామాలలో వయో వృద్ధులు, గీత,చేనేత కార్మికులు ఒంటరి మహిళలకు అర్హత కలిగినవారు ఉన్నారని వారికి గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఫించన్లు ఇవ్వకుండా కాలయాపన చేసిందని అన్నారు. ఇప్పుడు ఇందిరమ్మ రాజ్యం వస్తే పెన్షన్లు వస్తాయని ఎదురు చూస్తున్నారని, ప్రజా పాలనలో ధరఖాస్తులు పెట్టుకున్నారని ,ఐనప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వం స్పందించడంలేదన్నారు. గత ప్రభుత్వాల మాదిరిగా లబ్దిదారులను మోసం చేయవద్దని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యమంత్రి పెన్షన్లు మంజూరుకు అనుమతి ఇవ్వాలని కోరారు ఈ వినతి పత్రం ఇచ్చినవారిలో సిపిఎం పార్టీ మండల సహాయ కార్యదర్శి నీలకంఠం రాములు, మండల కమిటి సభ్యులు కొట్టం యాదయ్య, నారోజు అంజా చారి,నామ సైదులు, తదితరులు ఉన్నారు.

## మైనార్టీ యువతకు స్వయం ఉపాధిపై ఉచిత శిక్షణ

**దేవరకొండ,20ఫిబ్రవరి,ప్రభాతవార్త:** మైనార్టీ నిరుద్యోగ యువతీ యువకులకు మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో స్వయం ఉపాధిపై ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి విజయేందర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్‌పై శిక్షణ,ఉపాధిపై మైనార్టీ యువతకు శిక్షణ ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. 18 సంవత్సరాలనుండి 40సం.లలోపు వయసున్న మైనార్టీ అభ్యర్థులు ఈ నెల 22వ తేదీలోగా జిల్లా కలెక్టరేట్‌లోని మైనార్టీ సంక్షేమ కార్యాలయంలో లేదా బైట్ కంప్యూటర్స్ దేవరకొండ నందు ధరఖాస్తులు అందజేయాలని ఆయన సూచించారు. పూర్తి వివరాలకు 9966790522 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## నకిలి ఎస్‌ఓసిల ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్నవారిపై చర్యలు తీసుకోవాలి

..కట్ట భిక్షం

**చండూరు,20ఫిబ్రవరి,ప్రభాతవార్త:** చండూరు మున్సిపాలిటీ పరిధిలోగల పాత గ్రామ పంచాయతీలో 10 శాతం భూమిని గ్రామ పంచాయతీ కార్యదర్శికి అప్పగించడం జరిగింది.అట్టి భూమిని కొంతమంది వ్యాపారులు నకిలి ఓన్‌ఓసి పత్రాలు పాత గ్రామ పంచాయతీల కార్యదర్శుల నుండి తీసుకొని రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్ కట్ట భిక్షం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన ఈ ప్రకటన ద్వారా కోరారు.




# పంటలు ఎండి నష్టపోయిన రైతులను ఆదుకోవాలి : సిపిఐ

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త):** చిట్యాల మండలం వనిపాకల గ్రామంలో పంటలు ఎండిపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్‌కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ మండల నాయకులు ఎండిపోయిన వరి పొలాలను పరిశీలించడం జరిగింది. ఇదే గ్రామానికి చెందిన మేడి రామలింగయ్య అనే రైతు తనకున్న మూడు ఎకరాల భూమిలో ఆరు లక్షలు ఖర్చు పెట్టి మూడు బోర్లు వేసినప్పటికీ అర్ధ ఎకరం కూడా వరి పంట పండే పరిస్థితి లేదని ఆయన పేర్కొన్నారు. వనిపాకల గ్రామంలో భూగర్భ జలాలు బాగా అడుగంటి పోవడం వల్ల రైతులు వేసిన పంటలు ఎండిపోవడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. గ్రామంలో పంటలు ఎండిన రైతుల వివరాలను వ్యవసాయ శాఖ, రెవిన్యూ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వానికి నివేదికలు పంపి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పరిశీలన బృందంలో సిపిఐ మండల కార్యదర్శి ఎండి అక్బర్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్‌కె. షరీఫ్, సిపిఐ మండల నాయకులు మేకల బిక్షం, గుండాల సత్తయ్యలు ఉన్నారు.



# విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలి

**చిట్యాల, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త):**



నియోజకవర్గంలో బిజెపి చేపట్టనున్న భాగ్యలక్ష్మి క్లస్టర్ నుండి సికింద్రాబాద్ వరకు బిజెపి విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్‌రెడ్డి పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య పిలుపునిచ్చారు. మంగళవారం యాత్ర గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మైల నరసింహ, ప్రభాకర్‌రావు, చిట్యాల మున్సిపాలిటీ అధ్యక్షులు కూరెళ్ళ శ్రీను, రూరల్ అధ్యక్షులు పొట్లపల్లి నరసింహ, ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, మల్లేష్, జిట్ట విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

# దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నకిరేకంటి మొగులయ్య

**రామన్నపేట, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త):** భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రామన్నపేటకు చెందిన నకిరేకంటి మొగులయ్య నియమితులయ్యారు. ఈ మేరకు దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ మంగళవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. గత రెండు దశాబ్దాలుగా పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. 1994లో బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన మొగులయ్య 1998లో మండల పార్టీ అధ్యక్షుడిగా, 2004లో దళిత మోర్చా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 2007లో పార్టీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడిగా, 2009లో పార్టీ జిల్లా కార్యదర్శిగా, 2009 శాసన సభ ఎన్నికల్లో నకిరేకల్ భాజాపా అభ్యర్థిగా పోటీ చేశారు. 2011లో బిజెపి దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా, 2014లో పార్టీ జిల్లా



కార్యదర్శిగా పనిచేశారు. 2019 నుంచి యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 2023లో జరిగిన శాసన సభ ఎన్నికల్లో నకిరేకల్ బిజెపి అభ్యర్థిగా రెండోసారి పోటీ చేశారు. 2013 నుంచి 2018 వరకు రామన్నపేట సర్పంచిగా కొనసాగారు. ఆ సమయంలో రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా పని చేశారు. రాష్ట్ర దశాబ్దాల కాలంగా పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించిన అధిష్ఠానం ప్రస్తుతం పార్టీ దళిత మోర్చా ప్రధాన కార్యదర్శిగా నియమించింది. ఈ సందర్భంగా నకిరేకంటి మొగులయ్య రామన్నపేటలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన కేంద్రమంత్రివర్యులు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జి. కిషన్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బంగారు శృతి, డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పివి శ్యాంసుందర్‌రావు, యాదాద్రి భువనగిరి జిల్లా నల్లగొండ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, నాగం వర్షిత్‌రెడ్డి, కృతజ్ఞతల తెలిపారు.

# మొగులయ్యకు ఘన సన్మానం

**చిట్యాల, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త):**



భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన నకిరేకంటి మొగులయ్యకు బిజెపి చిట్యాల మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల పట్టణ అధ్యక్షులు కూరెళ్ళ శ్రీను, నకిరేకల్ అసెంబ్లీ కన్వీనర్ మైల నరసింహ, పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, ఈదుల మల్లేశం, జిట్ట విష్ణు, తదితరులు ఉన్నారు.

# అన్వేష్‌రెడ్డికి చైర్మన్ పదవి ఇవ్వాలి : అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి

**కేతేపల్లి, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకెట అన్వేష్‌రెడ్డికి రాష్ట్ర కార్పొరేషన్ పదవుల్లో చైర్మన్ పదవి ఇవ్వాలి అని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాలు నుండి బిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేసి, రైతుల పక్షాన పోరాటాలు చేస్తూ ధర్నాలు



రాస్తారోకోలు చేసి లాఠీ దెబ్బలు తిని, జైలుకు వెళ్ళి, బస్సు యాత్రలు పాదయాత్రలు ఎన్నో పోరాటాలు రైతుల పక్షాన రైతు సదస్సులు నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కొరకు ఎంతో శ్రమించి కష్టపడిన కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్ రెడ్డికి కార్పొరేషన్ పదవి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కాంగ్రెస్ రైతుల పక్షాన కోరుచున్నాము.

# వార్షిక పరీక్షలకు సిద్ధం అవుతున్న విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

....ఎస్ఎఫ్ఐ

**దేవరకొండ,20ఫిబ్రవరి,(ప్రభాతవార్త):**




ఇంటర్, పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ సంబంధిత శాఖ అధికారులను కోరారు. దేవరకొండ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానికంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరగబోయే ఇంటర్,పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులకు పరీక్ష కేంద్రాలలో విద్యాశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు ,చేయాలని, వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని అన్నారు.ఇంటర్ ప్రాక్టికల్స్‌లో అనేక పొరపాట్లు జరిగాయని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. పరీక్ష సమయంలో విద్యార్థులకు తాగునీరు,లైటింగ్,గాలి వెలుతురు సరిగా ఉండేలా చూడాలని, అధికారులు పకడ్బంధీ చర్యలు తీసుకోవాలని,పర్యవేక్షణ లోపాలు తలెత్తకుండా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులకు కమిటి తరపున ఆల్ ది బెస్ట్ తెలుపుతున్నామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ కుంచం కావ్య, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రామావత్ లక్ష్మణ్,బుడిగ వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి విజయ సంకల్ప యాత్ర గోడ ప్రతుల ఆవిష్కరణ

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త):**



చిట్యాల మండలం సుంకెనపల్లి గ్రామంలో బిజెపి విజయ సంకల్ప యాత్ర గోడ ప్రతులను ఆపార్టీ జిల్లా నాయకులు చెన్నోజు సాయికిరణ్‌చారి మంగళవారం ఆవిష్కరించి మాట్లాడారు. గల్లీలో ఎవరున్నా ఢిల్లీలో మాత్రం మోడీనే ఉండాలని యావత్ దేశ ప్రజలు కోరుకుంటున్నారని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి మెజార్టీ స్థానాల్లో విజయం సాధించడం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో బుంగ రాజేందర్, వంశీచరణ్, సాయికుమార్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త)** మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ఆధ్వర్యంలో జరుగుతున్న శీతాకాల శిబిరంలో భాగంగా వాలంటీర్లు శ్రమదానం చేసి పాఠశాల ఆవరణను భవనాలను శుభ్రపరిచారు.అనంతరం వై ఆర్ జి కేర్ సంస్థ ప్రతినిధులతో కలిసి హెచ్ఐవి మరియు ఇతరత్రా అనారోగ్యాలపై గ్రామస్తులకు మరియు భక్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డా॥వగ్గు సైదులు, వైఆర్‌జి కేర్ ప్రతినిధులు మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.



## నల్లగొండ వార్త



# నేడే హజ్రత్ అబ్బాస్ దర్గా ఉర్సు ఉత్సవాలు




**నేటి నుండి 23 వరకు ఉత్సవాలు**

**వివిధ జిల్లాలనుండి రానున్న భక్తులు**

**ఉర్సు ,కళ్యాణం ఒకేసారి జరగడం ఇక్కడి ప్రత్యేకత**

**చింతపల్లి, 20ఫిబ్రవరి, ప్రభాతవార్త:** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండవ జాన్‌పహాడ్‌గా పేరుగాంచిన అజహరత్ అబ్బాస్ దర్గా ఉత్సవాలకు ముస్తాబైయ్యింది.చింతపల్లి మండలం పికె మల్లేపల్లిలో కొలువైన ఈ దర్గా 55వ ఉర్సు ఈ నెల 21నుండి ప్రారంభం కానున్నాయి. మూడు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలకు మహబూబ్ నగర్, రంగారెడ్డి ,హైద్రాబాద్, గుంటూరు, నెల్లూరు., ఒంగోలు, ప్రకాశం, ఖమ్మం, వరంగల్, మెదక్ తదితర జిల్లాలనుండి భక్తులు తరలి రానున్నారు. దర్గాను దర్శిస్తే శారీరక రుగ్మతలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం. ఓవైపు ఉర్సు మరోవైపు భక్త మహేశ్వరుడి కళ్యాణం. అజహరత్ అబ్బాస్ కిందిభాగంలో ఉండగా, గుట్ట పైభాగంలో శ్రీగిరి భక్త మహేశ్వర స్వామి ఆలయం ఉన్నది. ప్రస్తుతం ఇక్కడ ఓవైపు మహేశ్వర స్వామి ఉత్సవాలు, మరోవైపు దర్గాలో ఉర్సు ఉత్సవాలు జగడం ఇక్కడి ప్రత్యేకత. ఇకపోతే హిందూ ,ముస్లీంల ఐక్యతకు ప్రతీకగా ఈ దర్గా నిలిచిందని చెప్పవచ్చు.గుట్టపై శ్రీ వినాయక,మహేశ్వర

స్వామి, ఉమా మహేశ్వర దేవి, ఆంజనేయ స్వామి ఆలయాలతోపాటు నవగ్రహ విగ్రహాలను ప్రతిష్టించారు.ఈ ఉత్సవాల సందర్భంగా విద్యుత్ దీపాలతో అలంకరించిన 75 అడుగుల ఎత్తు గల మక్క మదీన,శివలింగం నమూనాల అంకరణలు అమితంగా ఆకర్షిస్తాయి. చింతపల్లి మండలం మాల్,కుర్మేడు, కురంపల్లి,సాయిరెడ్డి, మొదుగులపల్లి మీదుగా బస్సు సౌకర్యం ఉంది.ఉర్సు సందర్భంగా అన్ని రూట్లలో బస్సులను ఏర్పాటు చేశారు.మూడు రోజులు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. 21 రాత్రి 11గంటల నుండి దర్గా మతత్తవలి మహమ్మద్ చాంద్ పాషాచే ఒంటెద్దు గంధం ఊరేగింపు, ఉదయం 8 గంటలకు శ్రీగిరి భక్త మహేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం,23న భక్తుల దీపారాధాన ,కుందూళ్లూ నిర్వహిస్తారు. 22న 39వ అన్నదాన కార్యక్రమం నిర్వహించి దర్శనార్థం విచ్చేసే భక్తులకు ఎలాంటి ఆటంకం కలుగకుండా అన్ని సదుపాయాలు ,ఏర్పాట్లు చేసినట్లు దర్గా నిర్వాహకులు తెలిపారు.



# ఘనంగా స్వామి వారి దోపోత్సవం....అశ్వవాహన సేవ















## మహాపూర్ణాహుతి ...
## చరమాంకానికి చేరుతున్న బ్రహ్మోత్సవాలు

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త**

తెలంగాణశైవక్షేత్రంగా విరాజిల్లుతూ భక్తులను అనుగ్రహిస్తున్న చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి.ఉత్సవాలలో భాగంగా మంగళవారం తెల్లవారుఝామున దోపోత్సవము , అశ్వవాహన సేవలను శైవాగమ శాస్త్ర ప్రకారం ఆలయ ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ప్రధానార్చకులు మృగయాత్రావినోద ప్రవచనముచే భక్తులను ఆధ్యాత్మికలోకంలో విహరింపజేశారు.పార్వతీ పరమేశ్వరులు తమ కళ్యాణ ఉత్సవం అనంతరం భూలోక యాత్రకు బయలుదేరి వనంలో విహరిస్తుండగా చోరులు స్వామి అమ్మవార్ల వస్తువులను దొంగిలించగా అది గమనించిన శివగణాలు చోరులను వెదికి పరమేశ్వరుని ఎదుట ప్రవేశపెట్టగా తాను ఉన్న వారి దగ్గర కొల్లగొట్టి లేని వారికి పంచుతూ ఉంటానని పరమేశ్వరునికి వివరించగా ఇక మీదట ఇలా చేయకుండా ఉండాలని,దొంగతనం మాని వేయాలని హితబోధ చేశారు.అంతట చోరులు తమ ఈ కథను స్వామి వారి బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులకు తెలిసేలా దీవించాలని వరం కోరాడని అర్చకులు ప్రవచించారు.కథకు అనుసారంగా భక్తులు చోరుల వేశధారణలో మొత్తం వృత్తాంతాన్ని కళ్ళకు కట్టినట్టుగా చూపించారు.అనంతరం స్వామి అమ్మవార్లను అశ్వవాహనంపై ఆలయ ప్రాంగణంలో ఊరేంగించారు.కార్యక్రమాలలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.నవీన్,అధికారులు,ఆలయ సిబ్బంది, అర్చకలు మరియు భక్తులు పాల్గొన్నారు.

### శాస్త్రోక్తంగా పూర్ణాహుతి

చెర్వుగట్టు వార్షికోత్సవాలలో భాగంగా ఫిబ్రవరి 15 నుండి ప్రారంభమైన దీక్షా హోమములు మంగళవారం పూర్ణాహుతితో పూర్తయ్యాయి.యాగం అంటే వేదమంత్రాలతో శక్తిని స్థాపించే క్రతువు కావున క్షేత్రానికి తరలి వచ్చే భక్తులకు అన్ని భాదలనుండి ఉపశమనం కలిగించే శక్తి యాగం ద్వారా భక్తులకు అందుతుంది కావున ఉత్సవాలలో హోమములు నిర్వహిస్తారని ఆలయ అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ వివరించారు.నిత్యకైంకర్యాల అనంతరం బ్రహ్మోత్సవాలలో భాగంగా అష్టోత్తర శత కలశములతో అభిషేకములు,సూర్యనమస్కారాలు, దీక్షాహోమములు,బలిహరణ, జయాది హోమములు నిర్వహించిన అనంతరం మహా పూర్ణాహుతి సమర్పించారు.ధ్వజారోహణం, త్రిశూల స్నానం, వసంతోత్సవం, మహానివేదన, నరాజన మంత్ర పుష్పములు, సుహాసినీ పూజ, క్షేత్రపాలక శ్రీ కాలభైరవ స్వామి వారికి విశేష అభిషేకములు నిర్వహించారు.సాయంకాలం స్వామి వారికి పుష్పోత్సవం,ఏకాంతసేవలు నిర్వహించారు.

### నేడు గ్రామోత్సవం

నేడు చెర్వుగట్టు ,ఎల్లారెడ్డిగూడెం గ్రామాలలో గజవాహన సేవ గ్రామోత్సవము నిర్వహించిన అనంతరం అమ్మవారు తిరిగి గట్టు క్రింద ఆలయంలోకి పున:ప్రవేశించడంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.నవీన్ తెలిపారు.



# గ్రామాలపై కొరవడిన ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ

- గ్రామాలలో కుంటుపడుతున్న అభివృద్ధి
- పడకేసిన పారిశుద్ధ్యం
- జీతాలు, బిల్లులు వసూలుకే పరిమితం





**చింతలపాలెం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** ప్రత్యేక అధికారుల పాలన అంటే ఎలా ఉండాలి. పల్లెలు అన్ని రంగాలలో వెలిగిపోవాలి. మిగిలిన గ్రామాలకు అదర్శంగా ఉండాలి. ఎందుకంటే ప్రత్యేక అధికారులంతా మండలస్థాయి అధికారులే. వాళ్ల చేతల్లో అభివృద్ధికి దూరంగా ఉన్న గ్రామాలు అభివృద్ధితో అద్దంలా మారిపోవాలి. అయితే ఈ ప్రత్యేక అధికారులు అమ్మకు కేటాయించిన గ్రామాలకు వెళ్లకుండా అభివృద్ధి పట్టనట్లు ఉండటంతో గ్రామాలు పారిశుద్ధ్య సమస్యలతో అధ్వానంగా తయారయ్యాయి. గతంలో సర్పంచ్‌లు ఉన్న గ్రామాలలో ప్రజలు ప్రశ్నించడానికైనా అవకాశం ఉండేది. కానీ ప్రస్తుతం సర్పంచ్‌ల కాలం ముగియడంతో ప్రత్యేక అధికారులు ఉన్న గ్రామాలలో ఆ అవకాశంలేక అనేక సమస్యలు రాజ్యమేలుతున్నాయి. చింతలపాలెం మండలంలో 16 గ్రామపంచాయితీలు ఉన్నాయి. గ్రామాలలో మాత్రం సమస్యలు ఎన్నో ఉన్నాయి. గ్రామాలలో మంచినీటి సమస్య, పారిశుద్ధ్యం, వీధిదీపాలు వెలగక పోవడం సమస్యలు పట్టిపీడిస్తున్నా ప్రత్యేక అధికారుల పాలన అస్తవ్యస్థంగా ఉన్నా గ్రామాభివృద్ధిని చూసే వారే కరువయ్యారు. సమస్యలు అలాగే ఉన్నా నిధులు మాత్రం ఖర్చవుతున్నాయి. గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ కేవలం ప్రధాన వీధులకే పరిమితమవుతుందని విమర్శలు వస్తున్నాయి. పైపై పనులు చేస్తూ వాటిని అధికారులు తమ అధికారుల వాట్సప్ గ్రూప్‌లో పెట్టి చేతులు దులుపుకుంటున్న సంఘటనలు కోకొల్లలు. గ్రామాల్లో ఎవరైనా నాయకుల చేతుల్లో ఉన్నాయి అని చెప్పడానికి భయపడుతున్నారనుకుంటే అదీకాదు. ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్నాయి. నిధులు లేకనో లేక అధికారుల పాలన సక్రమంగా లేకనో గ్రామంలో సమస్యలన్నీ కొన్ని రోజులుగా అలాటే తిష్టవేసి ఉన్నాయి. గ్రామాలలో ఎలాంటి రాజకీయ ఘర్షణలు లేకున్నా ఇక కడ అభివృద్ధి మాత్రం వెనకడుగు వేస్తుంది. ఇంత జరుగుతున్నా జిల్లా అధికారులు గ్రామాల సమస్యలు చూసీ చూడనట్లు వదిలేస్తున్నారు. నిత్యం గ్రామాల ప్రత్యేక అధికారులు జిల్లా స్థాయి అధికారుల కళ్లెదుటే తిరుగుతున్నా పథకాలపై సమీక్షలే తప్ప క్షేత్రస్థాయిలో గ్రామాలలో ఉన్న సమస్యలను పరిష్కరించే నాధుడే లేకుండా పోయాడు. ప్రజలు ఎన్నుకున్న సర్పంచ్‌ల పదవీకాలం ముగిసిన తర్వాత గ్రామాలలో ప్రత్యేక అధికారుల పరిపాలన పేరుకే తప్ప అభివృద్ధి పనులకు అవకాశం లేకుండా ఉంది. ఈ నేపథ్యంలో పల్లెల ప్రజలు తిరిగి పంచాయితీ ఎన్నికలు ఎప్పుడు వస్తాయా, తమ గ్రామాల సమస్యలు ఎప్పుడు తీరతాయా అని ఆలోచిస్తూ కాలం వెళ్లదీస్తున్నారు. గ్రామాలలో ఉన్న సమస్యలు చెప్పుకోవడానికి అందుబాటులో అధికారులు లేని పరిస్థితి ఏర్పడింది. గతంలో గ్రామాలలో ఉన్న సమస్యలను సర్పంచ్, పాలకవర్గం దృష్టికి తీసుకు వెళితే పరిష్కరించే



వారు కానీ నేడు ఆ పరిస్థితి లేదు. గ్రామాలపై ప్రత్యేక అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి ఇప్పటికైనా గ్రామాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

### 16 గ్రామాలకు ప్రత్యేక అధికారులు వీరే.....

అడ్లూరు, చింతలపాలెం గ్రామాలకు తహసిల్దార్ సురేందర్‌రెడ్డి,
కిష్టాపురం, రేబల్లె గ్రామాలకు ఇరిగేషన్ ఏఈఈ నాగార్జున,
శోభనాద్రిగూడెం, పీక్లానాయక్‌తండాలకు హెల్త్ ఆఫీసర్ సిహెచ్‌వో కృష్ణయ్య
చింత్రియాల, వజినేపల్లి గ్రామాలకు ఇరిగేషన్ ఈఈ స్వామి
దొండపాడు, పులిచింతల కాలనీ గ్రామాలకు ఎంపిడివో జగదీష్‌కుమార్
గుడిమల్కాపురం, గాంధీనగర్‌తండా గ్రామాలకు వెటర్నరీ డాక్టర్ మధు
నక్కగూడెం, తమ్మవరం గ్రామాలకు వెటర్నరీ డాక్టర్ రమేష్
ఎర్రకుంటతండా, కొత్తగూడెం గ్రామాలకు ఎంఈవో సైదానాయక్

గ్రామాలలో ప్రభుత్వం పంచాయితీ ఎన్నికలు నిర్వహించకపోవడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాలు ప్రత్యేక అధికారుల పాలనలోనే

# విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించాలి : ఎమ్మెల్యే కుంభం



**బీబీనగర్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామంలో గల మధర్ తెరిస్సా స్కూల్ 15వ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యర్కమాల్లో పాల్గొనాలని సూచించారు. ఉన్నత లక్ష్యాలతో విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు మంచి గుర్తింపును తేవాలన్నారు. ఈ సందర్భంగా క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీడిక్స్ సిఇఓ సజ్జ శ్రీనివాస్‌రావు, పాఠశాల కరస్పాండెంట్ ఆకుల శేషు హనుమంతారావు, ప్రిన్సిపల్ ఆకుల కోణార్క్‌రావు, మాజీ సర్పంచు కడెం లతా రాజేష్‌బాబు, సుర్వి వేణుగౌడ్, శివగల్ల ఇస్తారి, మాజీ ఉప సర్పంచు రంగ కృష్ణవేణి గోపాల్‌గౌడ్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు పంజాల ఆంజనేయులుగౌడ్, బండమీడి శ్రీరామ్‌గౌడ్ తదితరులున్నారు.



## సూర్యాపేట వార్త



# నిరుద్యోగులకు ఉపాధి కల్పనకై ఏకే పౌండేషన్ సేవలు అభినందనీయం : మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి




**హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 20:** గ్రామీణ ప్రాంతంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకై ఏకే పౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. మంగళవారం హాలియా పెన్షనర్స్ భవనంలో ఏకే పౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్‌కుమార్ అధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈసందర్భంగాజానారెడ్డి మాట్లాడుతూ మెగా జాబ్ మేళా నిర్వహించడం ద్వారా సాగర్ నియోజకవర్గంలో 200 మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించారని ఈసందర్భంగా అనిల్‌కుమార్‌ను అభినందించారు. జాబ్ మేళాకి ఎడ్రివ్డ్జ్ క్వెస్ క్రాఫ్ లిమిటెడ్, థ్రెడ్జ్ రెక్ లిమిటెడ్, మారుతిసుజుకి,ఢీమార్ట్ లిమిటెడ్, యురేక ఫోబ్స్ తదితర కంపెనీకి సంబంధించిన ప్రతినిధ/లు పాల్గొని యువతి, యువకులకు ఉపాధి కల్పించారు. ఈజాబ్ మేళాకు యువత నుంచి మంచి స్పందన వచ్చింది. కార్యక్రమంలో మాజీ జెడ్‌పీ వైస్ చైర్మన్‌కర్నాటి లింగారెడ్డి, సాగర్ ఎడమ కాల్వ మాజీ చైర్మన్ మలిగిరెడ్డి లింగారెడ్డి, సీనియర్ నాయకులు రావుల చినబిక్షం, రావుల రాంబాబు, తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, గౌని సుధారాణిరాజారమేష్‌యాదవ్; చవ్వా బ్రహ్మనందరెడ్డి, కాకునూరి నారాయణగౌడ్, శంకర్‌నాయక్, పౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్‌లో అక్రమ కట్టడాలను కూల్చివేసిన మున్సిపల్ సిబ్బంది



**చౌటుప్పల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని వలిగొండ రోడ్డులో గల సర్వే నెం. 113,114లల్లో అక్రమంగా ప్రభుత్వ భూములను ఖబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టడంపై మున్సిపల్ విజిలెన్స్ టీం మెరుపు దాడులు నిర్వహించారు. మంగళవారం ఆర్డిఓ శేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్, రెవిన్యూ, పోలీసుల సహకారంతో మున్సిపల్ సిబ్బంది అక్రమ నిర్మాణాలపై జెసిబిల సహాయంతో కూల్చివేశారు. ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## 13 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

మిర్యాలగూడ మండలం అలగడప గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన 13 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టుబడ్డాయి. మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ సతీష్, సివిల్‌సప్లయ్ అర్ఐ సురేందర్‌సింగ్ తెలిపిన వివరాల ప్రకారం..అదే గ్రామానికి చెందిన జిల్లా బిక్షం అనే వ్యక్తి తక్కువ ధరకు రేషన్ బియ్యం కొని అధిక ధరలకు ఇతరులకు విక్రయిస్తున్నట్లు గుర్తించి దాడులు చేయగా ఇంట్లో దాచి ఉంచిన 13 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టుబడినట్లు వారు పేర్కొన్నారు.



## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

తుంగతుర్తి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:

మండల పరిషత్ ప్రాథమిక వెంపటిలో స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజా ప్రతినిధులుగా తమదైన పాత్ర పోషించి అలరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా ఇండ్ల సృజన, మండల విద్యాధికారిగా రామనబోయిన ప్రవస్థి, మండల రెవిన్యూ ఆఫీసర్‌గా గౌడ్ చర్ల ప్రణతి, జిల్లా విద్యాధికారిగా రేగటి ఉషశ్రీ, జిల్లా పరిషత్ చైర్మన్‌గా సిరివి భావన, జిల్లా కలెక్టర్ గౌడిచర్ల ఆరాధ్య డిపూ ్యటీ కలెక్టర్ గుగులోతు జ్ఞానేశ్వరీ, విద్యాశాఖ మంత్రిగా జెక్కి, సహరి, ముఖ్యమంత్రిగా గుండ్ల అకిత్‌గౌడ్ పాత్రలను పోషించారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామనర్సయ్మ మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక దశ నుండి ఉన్నత లక్ష్యాలు ఎంచుకుని ఎదగాలన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉద్యోగాలు సంపాదించి ప్రజలకు సేవా చేయాలని ఎన్ని ఇబ్బందులు



ఎదురైన ఇష్టంతో కష్టమైన సరే భవిష్యత్తులో వివిధ రంగాలలో విద్యార్థులు ఎదిగి తల్లిదండ్రులకు, గ్రామానికి, గురువులకు ఉన్నత పేరు తీసుకరావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయబృందం భీవనపల్లి శ్రీనివాస్, పాలకుర్తి ఎల్లయ్య, పాలకూర జ్యోతి, మల్లెపాక రవీందర్, గుండ్ల ఆంజనేయులు,, రమాదేవి, మంజులను పాల్గొన్నారు.




## బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా సరిత

మిర్యాలగూడ, ఫిబ్రవర 20 ప్రభాతవార్త



బిజెపి మహిళా మోర్చా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన కొండేటి సరితాశేఖర్ ఎన్ని కయ్యారు. మంగళవారం సరిత స్థానికంగా అమె మా ట్లాడుతూ కష్టపడే కార ్యకర్తలకు పార్టీ పద వుల్లో గుర్తిం పు లభిస్తుందన్నారు. రాష్ట్ర కమిటికి ఎన్నికావడం ద్వారా బాధ్యత పెరిగిందని, కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి నియోజకవర్గంలో బిజెపి పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు.

## విద్యుత్‌షాక్‌తో వ్యక్తి మృతి

పెద్దవూర, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:



మండలంలోని గర్నెకుంట గ్రామానికి చెందిన వ్యక్తి చిట్టిమల్ల శ్రీను విద్యుత్‌షాక్‌తో మృతిచెందిన సంఘటన చోటు చేసుకుంది. పో లీసులు తెలిపిన వివరాల ప్రకారం 19వ తేదీన సాయంత్రం 4గంటల సమయంలో గ్రామ శివారులో తనకు గల భూమిలో బోర్ మోటార్ పని చేయకపోవడంతో కొద్ది దూరంలో గల ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజ్ కొట్టేసిందని చూసి, ఫ్యూజ్ వేయుటకు గాను ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆఫ్ చేసి పైకి ఎక్కినాడు. కానీ ట్రాన్ ్స ఫార్మర్ సరిగా ఆఫ్ కాకపోవడంతో సదరు శ్రీనుకు ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి కింద పడటం జరిగింది. మృతుడి భార్య జయమ్మ గమనించి అతని ఆటోలో ఆసుప త్రికి తరలిస్తుండగా నిన్నటి సాయంత్రం 4.30గంటల సమయంలో మార్గమధ్యలో చనిపోయాడని తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు సంతానం కలరు. మృతుడి భార్య జయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ జీ.ఆనందాయేగీ తెలిపారు.

## దాన్య నాయక్ కుటుంబాన్ని పరామర్శించి మాజీ ఎమ్మెల్యే నోముల భగత్



పెద్దవూర, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:

పెద్దవూర మండలం, నీమానాయక్ తండా గ్రామానికి చెందిన కిచ్యసాద్ మఠం ప్రధాన అర్చకులు రమావత్ దాన్యనాయక్ ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించడం వలన నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జటావత్ రవినాయక్, శివాజీనాయక్, శ్రీకర్‌నాయక్, ఆంగోతు గోపినాయక్, లక్ష్మణ్‌నాయక్, మునినాయక్, రమావత్ నిరంజన్, లక్ష్మణ్‌నాయక్, నగేష్‌రావు, రమేష్, గోపినాయక్, సేవ్యనాయక్, బాలు నాయక్, రంగా తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రాముని దర్శనానికి వెళ్లిన భక్తులు

పెన్‌పహాడ్,20ఫిబ్రవరి,ప్రభాతవార్త:



ఇటీవల కేంద్రం ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రారంభించిన ఆయోధ్య శ్రీరాముడి దేవాలయాన్ని దర్శించడానికి మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి మధు ఆధ్వర్యంలో శ్రీరాముని భక్తులు మంగళవారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ఆయోధ్య రాముని పున:నిర్మాణ దేవాలయాన్ని దర్శించడానికి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్‌రావు ఉచిత రైతు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నారని తెలిపారు. గ్రామంనుండి భక్తులు తరలి వెళుతున్నట్లు వెళుతున్నట్లు, భక్తులకోసం అయోధ్యలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వెంకటేశ్వర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు మామిడి శ్రీనివాస్, భక్తులు మామిడి రామనరసయ్య, చెనగాని సతీష్,మామిడి వెంకన్న, మామిడి నారాయణ, లొడంగి నాగరాజు, మామిడి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## బొంతుగుల కురుమ సంఘం ఎన్నిక

రాజాపేట,ఫిబ్రవరి20, ప్రభాతవార్త:



రాజాపేట మండల కురుమ హాడాక్ కమిటీ ఆధ్వర్యంలో బొందుగుల గ్రామ కమిటీ ఏర్పాటు చేశారు. మంగళవారం వివరాలు చెప్పారు. అధ్యక్షునిగా మాపు భాస్కర్, ఉపాధ్యక్షులుగా బాల్ద కరుణాకర్, గవ్వల బాలయ్యలను ఎన్నుకున్నారు. కమిటీకి సహకరించిన కురుమ కుల పెద్దలకు కన్వీనర్ వస్పురి సుధాకర్, కో కన్వీనర్ గౌర బక్కయ్య తదితరులు కృతజ్ఞతలు చెప్పారు.

## తెలంగాణ సాయుధపోరాట యోధుడు

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

తెలంగాణ సాయుధ పోరాట యోదుడు,నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ నంద్యాల శ్రీనివాస్‌రెడ్డి స్ఫూర్తిని కొనసాగించాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం నంద్యాల వర్ధంతిని పురస్కరించుకొని అయన మనవరాళ్లు డాక్టర్ చరిత, డాక్టర్ సృజనలు ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ పేద ప్రజల కోసం అహర్నిశలు పోరాడిన గొప్ప నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి అని, అయన అశయాలు కొనసాగిస్తున్న కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల వేణుధర్‌రెడ్డి, నంద్యాల కృపాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న అవులు పట్టివేత

మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



మూగజీవాలను డిసిఎం లారీలో కుక్కి అక్రమంగా తరలిస్తుండగా మంగళవారం మిర్యాలగూడ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. రూరల్ ఎస్ఐ సతీష్‌వర్మ తెలిపిన వివరాల ప్రకారం..మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామ సమీపంలో వాహనాలు తనిఖీలు చేస్తుండగా ఒక డిసిఎం లారీలో పదుల సంఖ్యలో మూగ జీవాలైన అవులు ఉన్నాయని, వాటిని అక్రమంగా కబేలానికి తరలిస్తున్నట్లు గుర్తించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## గాయాపడిన గీతాకార్మికునికి ఆర్థిక చేయూత

వలిగొండ,ఫిబ్రవరి20, ప్రభాతవార్త:

మండలంలోని వెల్వర్తి గ్రామానికి చెందిన పరకాల స్వామి గౌడ్ ఇటీవల ప్రమాదవశాత్తు తాటి చెట్టు నుండి జారి పడి తీవ్ర గాయాలు కాగా గీతా కార్మిక సహకార సంఘం నిధుల నుండి వైద్య ఖర్చుల నిమిత్తం తక్షణ సహాయంగా రూ.15వేలను మంగళవారం బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి యాదయ్య బాధితునికి అందించారు. ఈ కార్యక్రమంలో గీతా కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాగిరి కృష్ణయ్య, పలుసం స్వామి, పరకాల వెంకటేశం, దశరత, గుండు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక తనిఖీపై గ్రామ సభలు

**పెన్‌పహాడ్,20ఫిబ్రవరి,ప్రభాతవార్త:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం నిర్వహణపై మండలంలోని వివిద గ్రామాలైన సింగారెడ్డిపాలెం, పెన్‌పహాడ్, దుబ్బతండా, జల్మాల కుంటతండా, న్యూబంజారా హిల్స్, గూడెపుకుంట తండాలో 14వ విడత సామాజిక తనిఖీని గత ఐదు రోజులుగా నిర్వహించిన అనంతరం మంగళవారం గ్రామ సభలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఆర్‌పి సురేష్, ఈసి సంద మహేష్‌లు మాట్లాడుతూ గ్రామాలలో ఉపాధిహామి కూలీలకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు అందించేందుకు ఫీల్డ్ అసిస్టెంట్లు కృషి చేయాలని ,బ్యాంకు ఖాతాలకు ఆధార్‌కు సెల్ నెంబర్‌లు అనుసంధానం చేయాలన్నారు. సామాజిక తనిఖీ బృందం దృష్టికి వచ్చిన కూలీల సమస్యలను వెల్లడించేందుకు ఈ నెల 22న మండలస్థాయి సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఏలు ఏకస్వామి, బుచ్చన్న, రాంకుమార్,



శ్రీనివాస్, సువర్ణ, అనూష, ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్‌లు కవిత, జ్యోతి, పావని, సామాజిక తనిఖీ బృందం సభ్యులు, కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం

**త్రిపురారం,20ఫిబ్రవరి,ప్రభాతవార్త:** మండలంలోని కంపసాగర్ పరిధిలోని కోమటిగూగెం గ్రామానికి చెందిన ఆలంపల్లి నాగయ్య పూరిల్లు సోమవారం అర్థరాత్రి ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధం అయినట్లు బాధితులు తెలిపారు. చట్టుపక్కలవారు మంటలను ఆర్పినట్లు తెలిపారు. ఏఆర్ఐ వంగూరిర్ఘూన్సీ ఘటనాస్థలానికి చెరుకుని పంచనామా నిర్వహించారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం:కంపసాగర్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన బాధిత కుటుంబానికి కంపసాగర్ గ్రామానికి చెందిన కొండ భాస్కర్ 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్నిఅందజేశారు. ఆయన వెంట జొన్నలగడ్డ



రమేష్, శ్రీనివాస్, కోటయ్య, కోటేష్, కృష్ణయ్య, మధు, సైదులు, తదితరులు ఉన్నారు.

## తెగిపడిన కరెంటు వైరు, తృటిలో తప్పిన ప్రమాదం

**మోతె,20ఫిబ్రవరి,ప్రభాతవార్త:** లో వోల్టేజి కారణంగా మండల పరిధిలోని రాఘవపురం క్రాస్‌రోడ్డు వద్ద జనావాసాల మద్య కరెంటు వైరు తెగిపడటంతో తృటిలో ప్రమాదం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం గ్రామంలో జనాలు సంచరిస్తున్న సమయంలో విద్యుత్ వైరు తెగిపడింది. అదృష్టవశాత్తు ఆసమయంలోఎవరూ అక్కడ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది.

తక్షణమే కాలిపోయి ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్, తెగిన వైరు తీసివేసి కొత్తది ఏర్పాటు చేయాలని, మరోసారి ఇలాంటి ఘటనలు జరుగకుండా సంబందిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

**మోతె,20ఫిబ్రవరి,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మామి ల్లగూడెం గ్రామంలో జాతీయ ం గ్రామీణ ఉపాధి హామి పథకం నిధులనుండి 13 లక్షల వ్యయం తో సిసి రోడ్డు పనులకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి మంగళవారం శంక ుస్థాపన చేశారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎంపిడివో ,ఎస్ఐలను సన్మానించిన లింగంపల్లి నాయకులు

**నూతనకల్,20ఫిబ్రవరి,ప్రభాతవార్త:** మండల అభివృద్ధి అధికారి సునీత, మండల ఎస్ఐ జూకూరి సైదులులను మండల పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన మాజి సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోరుగంటి ఉషా రామ్‌కిషన్‌రావు, పార్టీ సీనియర్ నాయకులు ఉప్పుల పాపయ్యలు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించి, అభిన ందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ఏఈ లావణ్య, నాయకులు వేల్పుల వెంకన్న, దేశపంగు మురళి, నాగరాజు, ఎల్లయ్య, బొద్దని రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో గరిడేపల్లి ఎస్ఐకి గాయాలు

**పెన్‌పహాడ్,20ఫిబ్రవరి,ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో గరిడేపల్లి ఎస్ఐ ఈట సైదులుకు గాయాలైన సంఘటన మండల పరిధిలోని సింగారెడ్డి పాలెం గ్రామ శివారులో మంగళవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఈట సైదులు సోమవారం రాత్రి విధులు ముగించుకుని సూర్యాపేట తన నివాసానికి కారులో బయలుదేరగా, తెల్లవారుజామున 5గంటలకు పొగ మంచు కమ్మి ఉండటంతో రోడ్డు సరిగా కనిపించక, అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లింది. దీంతో ఎస్ఐ సైదులుకు స్వల్ప గాయాలు అయ్యాయి. ఈ ఘటనలో ఎస్ఐతోపాటు డ్రైవర్ ఓంకార్ కూడా ఉన్నారు. చికిత్స నిమిత్తం సూర్యాపేట ఆసుపత్రికి తరలించారు.

## గ్రామ పంచాయతీలను తనిఖీ చేసిన ఎంపిడివో సునీత

**నూతనకల్,20ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని దిర్శనపల్లి ,పెద్దనెమిల ,బికుమల్ల గ్రామ పంచాతీలను మండల అభివృద్ధి అధికారిణి పి.సునీత మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఆయా గ్రామాలలోని నర్సరీలను, స్మశాన వాటికలు, పల్లె ప్రకృతివనాలను సందర్శించారు. అనంతరం పెద్ద నెమిల పాఠశాలలో విద్యార్థులకు అందించే మద్యాహ్న భోజన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపివో శ్రీరాములు, మాజి సర్పంచ్ మరాటి రామస్వామి, పంచాయతీ కార్యదర్శి వినోద, పాఠశాల ఇంచార్జ ప్రధానోపాద్యాయులు హరికృష్ణ, వెంకయ్య, ఉమారాణి, ఎఫ్ఏ కళ్యాణి, వనసేవక్ వెంకన్న, గ్రామ పంచాయతీ సిబ్బంది గడ్డం వెంకన్న , వెంపటి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

**మఠంపల్లి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామిఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా ని ర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తులనడుమ అర్చకులు శాస్రో క్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూ రు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మి న ర్సింహమూర్తి,

## నేడు నేరేడుచర్లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

**నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త** నేరేడుచర్ల మండలంలోని తెలగరామయ్యగూడెంలో 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేపడుతున్నందున ఈనెల 21న బుధవారం ఉదయం 10గం.లనుండి మధ్యాహ ్నం 1గం.వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ట్రాన్స్‌కో ఏఈ పందిరి శ్రీనివాస్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## వైభవంగా భీష్మ ఏకాదశి అర్చనలు

**మేళ్లచెరువు ఫిబ్రవరి 20 ప్రభాతవార్త** స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్‌కాలనీలో వేంచేసియున ్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలోమంగళవారం భీష్మ ఏకాదశి సందర్భంగా ప్రతే ్యక అర్చనలు, పారాయణములు, అభిషేకములు, హారతులు, గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్య క్రమాలలతో సుదర్శన ం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నల్లాన్‌చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాచాలీసా పారాయణములు

**మేళ్లచెరువు ఫిబ్రవరి 20 ప్రభాతవార్త** స్థానిక పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా హనుమాచాలీసా పారాయణములు, సింధూరంతో అలంకరణ, తమలపాకులతో అర్చనలు, అభిషేకములు, అన ్నప్రసా దవితరణ, గుడిసేవలు అత ్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో ఆలయ చైర్మన్ శెట్టి రాజకుమార్, సుదర్శనం మోహనకృష్ణమాచార్యులు, కృష్ణప్రసాద్, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య సేవలు అభినందనీయం

**ఆలేరు,ఫిబ్రవరి20, ప్రభాతవార్త:**

ఉచిత వైద్య సేవలు అభినందనీయమని, ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో ఉపయోగకరమని 6వ వార్డు కౌన్సిలర్ రాయపురం నర్సింహులు అన్నారు. మంగళవారం ఆలేరు మున్సిపాలిటీ వార్డు కార్యాలయంలో మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన వైద్య శిబిరాల్లో ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వల్ల సకాలంలో వ్యాధి నిర్ధారణ జరుగుతుందని, తద్వారా సకాలంలో చికిత్స పొందవచ్చు అన్నారు. ఈ శిబిరంలో 100 మందికి పలు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వస్పరి బాలయ్య, స్వామి, పల్లె మహేష్,



అంకిరెడ్డి కృష్ణ, గందమాల యాదగిరి, వట్టిపల్లి మధు తదితరులు పాల్గొన్నారు.

# ఒత్తిడి లేకుండా చదివితేనే విజయం సాధిస్తారు: ఎంపీపీ

**ఆలేరు,ఫిబ్రవరి20, ప్రభాతవార్త:**

ఒత్తిడి లేకుండా విద్యార్థులు చదివితేనే పదిలో విజయం సాధిస్తారని ఆలేరు ఎంపీపీ గందమాల అశోక్ అన్నారు. మంగళవారం ఆలేరు మండల కేంద్రం వందనపల్లి గ్రామంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో విద్యార్థులకు పరీక్ష ప్యాడులను ప్రధానోపాధ్యాయులు మధు, సయ్యద్ సమక్షంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, తల్లిదండ్రులకు గురువులకు మంచిపేరు ప్రతిష్టలు తీసుకురావాలని, నేటి పోటీ ప్రపంచంలో ఒత్తిడి లేకుండా విద్యను అభ్యసించాలని అన్నారు. మండలానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. విద్యార్థులకు ప్రస్తుతంగతంలో కంటే మెరుగ్గా వస్తువులు ప్రభుత్వం కల్పిస్తున్నాయని, దానిని ఉపయోగించుకుంటూ ముందుకు సాగాలని, ఉన్నత రంగాలలో ఎవరికి



నచ్చిన రంగంలో వారు వెళ్లే విధంగా ఇప్పటి నుండే ఒక లక్ష్యాన్ని ఆమార్చుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, యూత్ మండల అధ్యక్షులు ఉట్కూరి సురేష్, గ్రామ శాఖ అధ్యక్షులు నోముల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కులగణన సర్వే చేపట్టడం అభినందనీయం

**ఆలేరు,ఫిబ్రవరి20, ప్రభాతవార్త:**

ప్రత్యేక రాష్ట్ర తెలంగాణ ఏర్పడి దశాబ్దకాలం అవుతున్న తరుణంలో గత ప్రభుత్వం చేపట్టలేని బీసీ కులగణన సర్వేను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కుల గనుల సర్వేను చేపట్టాలని శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం చాలా హర్షనీయమని బీసీ సంక్షేమ సంఘం ఆలేరు నియోజకవర్గం ఉపాధ్యక్షులు కమ్మంపల్లి శ్రీరాములు అన్నారు. ఆలేరు పట్టణ కేంద్రం స్థానిక జెట్టా సిద్ధులు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుల గణన వలన బడుగు బలహీన వర్గాలు రాజకీయంగా, విద్యా, ఉపాధి, సంక్షేమ కార్యక్రమాలలో న్యాయం జరుగుతుంది అన్నారు. దామా షా ప్రకారం రిజర్వేషన్ల ప్రక్రియ తిరిగే అవకాశం ఉంటుందని, బీసీ జనాభాలో ఇంకా వెనుకబడిన బీసీ వర్గాల వారికి రాజకీయ ప్రాధాన్యత పెరుగుతుంది అన్నారు. ఈ సమావేశంలో



బహదూర్ పేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పల్లె శ్రీనివాస్, మధు, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# హరే రామ, హరే కృష్ణ నామస్మరణతో మార్మోగిన రాజాపేట

### -భక్తిశ్రద్ధలతో ఏకాదశి నగర సంకీర్తన

### -మర్కుకు ఆశ్రమం ఆధ్వర్యంలో కార్యక్రమం

**రాజాపేట,ఫిబ్రవరి20, ప్రభాతవార్త:**

శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో మంగళవారం ఏకాదశి పర్వదిన ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం ఏక నామంతో ఏకాదశి విశేషమైన రోజు పురస్కరించుకొని మండల కేంద్రమైన రాజాపేటలో ఉదయం నగర సంకీర్తన కార్యక్రమం జరిగింది. శ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండు రంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా రాజాపేటలో ఉదయం శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి ప్రారంభమైంది. ప్రధాన వీధుల గుండా ఆలయాల ప్రదర్శన చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. హరే రామ నామ జపంతో గ్రామం మార్మోగింది. అభయాంజనేయ స్వామి ఆలయం, శ్రీ సత్యనారాయణ స్వామివారి ఆలయం, శివాలయం, మార్కండేయ స్వామివారి ఆలయం, శ్రీ వెంకటేశ్వర స్వామివారి(మఠం) ఆలయం, పుట్ట హనుమాన్ ఆలయంల ముందు నుండి కార్యక్రమాన్ని కొనసాగిస్తూ దర్శనాలు చేసుకున్నారు. ఆలయాల్లో కొనసాగిస్తూ దర్శనాలు చేసుకున్నారు. ఆలయాల్లో ప్రదక్షిణ చేసి పూజలు చేశారు. మర్కుకు శ్రీ భావానంద స్వామివారి ఆశీస్సులతో అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో హరే రామ నామ సంకీర్తన జరిగింది. మొదటగా ఆలయంలో ప్రతిష్టమూర్తులకు ప్రత్యేక



పూజలు చేశారు. గోత్రనామాలతో అష్టోత్తర పూజలు జరిగాయి. కార్యక్రమంలో డాక్టర్ బోగ జ్ఞానేందర్, ఎక్కలదేవి సోమరాజు, కూనూరు బిక్షపతి, సోమసాని చంద్రం, బిర్రు శ్రీనివాసులు, నాళ్ళ శేఖర్, పెద్ది సంతోష్ కుమార్, భార్గవ్, శ్రీమాన్, వినయ్‌కుమార్, సాహిత్, విరాట్, దీక్షిత్, అభి, ఉప్పల రమేష్ తదితరులు ఉన్నారు. ఏకాదశి పర్వదినం సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. చివరగా ఆలయంలో శ్రీ భావానంద అష్టకం సామూహికంగా జరిగింది. భావానంద అష్టక పఠణం ద్వారా కలిగే మంచిని ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వివరించారు. ఆలయంలో కుటుంబ సభ్యుల పేరున దాత కుటుంబం సుఖసంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని, గోత్రనామాలతో అష్టోత్తర పూజలు ఆలయ అర్చక స్వాములు నిర్వహించారు. వచ్చిన భక్తులకు బెజుగం చంద్రశేఖర్ స్వప్న దంపతులు ప్రసాదం అందజేయగా, ప్రత్యేక బహుమతులు దాత నాళ్ళ శేఖర్ అందజేశారు.




# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

**గుండాల,ఫిబ్రవరి20, ప్రభాతవార్త:**



గ్రామీణ క్రీడోత్సవాలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని స్థానిక ఎస్ఐ డి.యాకన్న అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మోత్కూరు పాత స్థాయి తాలూకా గ్రామీణ క్రీడోత్సవాల్లో విజేతలైన క్రీడాకారులకు అందజేసిన బహుమతి ప్రధానోత్సవంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ క్రీడలు జాతీయ సమైక్యతను పెంపొందించేందుకు దోహదపడతాయన్నారు. నేడు గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడ నిర్వాహకులు ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు. మట్టిలోని మాణిక్యాలను వెలికితీసేందుకు క్రీడోత్సవాలు ఎంతో తోడ్పడతాయన్నారు. క్రీడల నిర్వహణకు ప్రత్యేక చొరవ చూపిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వీరసారపు యాదగిరి గౌడ్‌ను పూర్వ విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ వైస్ చైర్మన్ మహేశ్వరం మహేందర్ రెడ్డి, సింగర్ చైర్మన్ లింగాల బిక్షం, మాజీ ఎంపీపీ ద్యాప కృష్ణారెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఎండి.షరిపొద్దిన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వీరసరపు యాదగిరి గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు ఏలూరు రామ్ రెడ్డి, నాయకులు సూదగాని రామచంద్రయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కైలాసపురం ఆలయ వార్షికోత్సవానికి ఉప్పల సిద్ధిలింగంకు ఆహ్వానం

**రాజాపేట,ఫిబ్రవరి20, ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామ సమీపంలోని కైలాసపురంలో వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం ఆలయ 27వ వార్షికోత్సవం, అన్నపూర్ణ సత్రం 28వ వార్షికోత్సవంలో పాల్గొనాలని కోరుతూ రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి, రఘునాథపురం పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల సిద్ధి లింగకు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆహ్వాన పత్రికను అందించారు. మంగళవారం అంజయ్య స్వామి మాట్లాడుతూ.. ఈనెల 25వ తేదీన ఈ కార్యక్రమం జరుగుతున్నట్లు వివరించారు. అనంతరం రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులకు ఆహ్వాన ప్తఇక అందించారు. ఆహ్వానం అందజేసిన వారిలో ఐవిఫ్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి, ఐవిఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు సారాబు సంతోష్‌కుమార్ గుప్తా, ఐవిఎఫ్ జిల్లా యువజన విభాగం నాయకులు సముద్రాల వేణు, బచ్చు మణికంఠ, బీఆర్ఎస్ నాయకుడు జంగ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి శ్రద్ధ చూపాలి

## - ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు

మేళ్లచెరువు ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన మండలస్థాయి సర్వసభ్య సమావేశంలో ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామాల అభివృద్ధికి శ్రద్ధ చూపాలని, ఎండాకాలం సమీపిస్తున్నందున గ్రామాలలో త్రాగునీరు, ఇండ్లల్లో వాడకం నీరు సక్రమంగా సరఫరావేసేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, మంచినీటి పథకాలన్నీ స క్రమంగా పని చేసే విధంగా చూడాలని కోరారు. అన్ని గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాల గురించి, సమస్యల గురించి, ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాల గురించి చర్చించారు. ఈ సమావేశంలో జడ్పిటిసి చాగంరెడ్డి పద్మగోవిందరెడ్డి, వైస్ ఎంపిపి గాయం గోపిరెడ్డి, ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ, తహసిల్దార్ పోలేని జ్యోతి, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, కందుల వీరయ్య, శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, భూక్య సైదానాయక్‌తోపాటు అన్ని గ్రామాల ఎంపిటిసిలు, జిపి కార్యదర్శులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.







# బిసి కులగణన నిర్ణయం పట్ల హర్షం

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసి కులగణన చేయాలనే నిర్ణయాన్ని అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం విన్నపం ఒక పోరాటం స్వచ్ఛంద సంస్థ తరపున పలువురు బిసి నాయకులు హుజూర్‌నగర్ టౌన్‌హాల్‌లో సావిత్రి భాయిపూలే చిత్రపటానికి పాలాభిషేకం చేసి పూలమాలలువేసి స్వీట్లు పంచుకొని తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ తమ మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా విన్నపం ఒక పోరాటం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు చీకూరిలీలావతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిసి సాధికారిత సాధించాలంటే జనాభా ప్రాతిపదికన దామాషా పద్ధతిన చట్టసభలలో బిసిలకు సీట్లు కేటాయించాలన్నారు. బిసి సంక్షేమంకోసం రాబోయే రోజుల్లో బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘాల నాయకులు తన్నీరు మల్లికార్జున్, పాలకూరి బాబు, చిలక కిశోర్, బొడ్డు గోవిందరావు, గూడెపు దీప, డి.రామ్మూర్తి, తెప్పని యలమంద, రవి, కొత్తూరు క్రాంతికుమార్, మచ్చ సందీప్, అంజనపల్లి రవి, గూడెపు సరస్వతి, లక్ష్మి, సుధా, కృష్ణ, శ్రీలత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్గత మార్కుల పరిశీలన

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో మంగళవారం 10వ తరగతి విద్యార్థుల అంతర్గత మార్కులను పరిశీలనాధికారి ఎం.బాలు ఆధ్వర్యంలో మండల పరిశీలన బృందం పరిశీలించారు. విద్యార్థులకు సంబంధిత వ్రాత పుస్తకాలు, ప్రాజెక్ట్ పని రికార్డులు, స్లిప్‌టెస్ట్‌లు తదితర నోట్స్ పరిశీలించిబంధిత పట్టికలతో సరిచూసి మార్కులను నిర్ధారించింది. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, ఉపాధ్యాయ బృందం వై.నరసకుమారి, పి.పద్మావతి, ఎం.సై దులు, కె.వెంకటేశ్వర్‌రావు, సిహెచ్.ప్రభాకర్‌రెడ్డి, నరసింహారావు, బి.భవాని, స్రవంతి, అన్నపూర్ణ, కళ్యాణి, శ్రీనివాసరావు, స్రవంతి,రవి, కృష్ణప్రసాద్, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రామాలయంలో ప్రారంభమైన వార్షిక బ్రహ్మోత్సవాలు

## - శాస్త్రోక్తంగా నమ్మాళ్వారుల అధ్యయనోత్సవాలు

హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామివారి సన్నిధిలో వార్షిక అధ్యయనోత్సవాలు మంగళవారం ఆగమశాస్త్ర రీతిలో వైభవంగా ప్రారంభ మయ్యాయి. వేకువజాముననే స్వయంభు వేణుగోపాలస్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపిన పండితులు నిత్యవిధి కైంకర్యాలను ఈ సందర్భంగా నిర్వహించారు. ఉత్సవ మూర్తులకు, పరమభక్తాగ్రేసరుడు నమ్మాళ్వారులకు తిరుమంజనం నిర్వహించి సేవోత్సవంలో తీర్చిదిద్దారు. అలాగే ప్రధాన ఆలయ మండపంలో ఉత్సవ మూర్తులకు పట్టువస్త్రాలు, తులసిమాలలతో శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామివారిని దివ్య మనోహరంగా అలంకరించారు. అలంకారసేవ, ఆళ్వారుల సేవోత్సవాల ముందు అర్చక బృందం, రుత్విక్కులు దివ్యప్రబంధ వేదపఠనం గావించారు. అలాగే నమ్మాళ్వారుల అధ్యయనోత్సవాల విశిష్టతను ప్రధాన అర్చకులు శ్రీమాన్ బద్రినారాయణాచార్యులు భక్తులకు చక్కగా వివరించారు. నమ్మాళ్వార్లు రచించిన దివ్యప్రబంధ పఠనం జరిపారు. మంగళవాయిద్యాల నడుమ పల్లకీసేవ నేత్రపర్వంగా కొనసాగింది. భగవత్ రామానుజాచార్య అవతరణ ఘట్టాలతో అధ్యయనోత్సవ పర్వాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ పూజాకార్య క్రమాల్లో ఈవో గుజ్జుల కొండారెడ్డి, స్థానాచార్యులు దామోదచార్యులు, అర్చకులు నర్సింహచార్యులు, భాస్కరాచార్యులు, మహిళ భక్తులు భారతమ్మ, వంకాయల పద్మ, ఆండాలు,సుకన్య, పద్మ, భక్తులు పాల్గొన్నారు.



# సీనియర్ పాత్రికేయులు పానుగంటి కృష్ణయ్య మృతి

## - నేడు పెంచికల్‌దిన్నలో అంతిమయాత్ర

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



నేరేడుచర్ల పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు, విశ్రాంత అధ్యాపకులు పానుగంటి కృష్ణయ్య మంగళవారం ఉదయం అనారోగ్యానికి గురై మృతి చెందారు.వార్త దినప త్రికలో రెండు దశాబ్దాలకుపైగా పాత్రికేయ వృత్తిలో కొనసాగుతున్నారు. ఈ వృత్తిలో కొనసాగుతూనే మిర్యాలగూడ కెఎన్ఎం డిగ్రీ కళాశాల అధ్యాపకులుగా చిరకాలం సేవలందించి ఇటీవల పదవీ విరమణ పొందారు. నేరేడుచర్ల పట్టణంలో స్థాపించిన వికాస్ జూనియర్ కళాశాల భాగస్వాములుగా, సివిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు పనిచేసి ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పలు వేదికలలో ఆయన చేసిన ప్రసంగాలు ఉద్యమ స్ఫూర్తిని ప్రేరేపించే విధంగా ఉండేవి. టివిల్లో, ఆన్‌లైన్‌లో కూడా పాఠాలు బోధించేవారు. మంగళవారం ఉదయం నివాసముంటున్న అద్దె గృహంలో ఆయన తుదిశ్వాస విడిచారు. ఆయన స్వగ్రామమైన నేరేడుచర్ల మండలంలోని పెంచికల్‌దిన్నలో ఈనెల 21న అంతిమయాత్ర నిర్వహించనున్నారు. పాత్రికేయులుగా, అధ్యాపకులుగా నేరేడుచర్ల, మిర్యాలగూడ పట్టణ ప్రజలకు చిరపరిచితులు. ఆయన మరణవార్త పలువురిని కలిచివేయగా నేరేడుచర్లలో విషాదఛాయలు అలుముకున్నాయి. పలువురు రాజకీయ నాయకులు, జర్నలిస్టులు, విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తరలివచ్చి కృష్ణయ్య భౌతికకాయానికిపూలమాలలువేసి నివాళులర్పించారు.

# కోర్టు ఆదేశాలతో దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం, ఉద్యోగులపై కేసు నమోదు

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు జారీ చేసిన ఆదేశాలతో భవానిపురంలో గల దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీకి చెందిన ఎండి.బంగారురాజు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ నాగమల్లేశ్వరరావుతోపాటు ఫ్యాక్టరికి చెందిన ఉద్యోగులు 9మందిపై పాలకీడు పోలీస్‌స్టేషన్‌లో క్రైమ్ నెం.28/2024 ద్వారా కేసు నమోదైనట్లు బాధితుల తరపు న్యాయవాది కాల్వ శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం పాలకీడు మండలంలో రావిపహాడ్ గ్రామానికి చెందినకల్లేటి వెంకయ్య అప్పటి ప్రభుత్వం 1975వ సంవత్సరంలో గ్రామరెవిన్యూలోని సర్వేనెం.31/7, 31/18నందు గల 5ఎకరాలను జీవనోపాధికోసం ఇవ్వడం జరిగింది. సదరు భూమిలో అతను, అతని కుటుంబసభ్యులు వ్యవసాయం చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు. అయితే ఇదే భూమి సమీపంలోని దక్కన్ ఫ్యాక్టరీ యాజమాన్యం భూమి ఉండటంతో ఫ్యాక్టరీ విస్తరణ కోసం వెంకయ్య భూమిపై కన్నేసిన సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం, నిర్వాహకులు ఒకవ్యక్తిద్వారా తప్పుడు పొలం పత్రాలు సృష్టించి ఫోర్జరీ ద్వారా పొలం కాజేసేందుకు ప్రయత్నించడంతో బాధిత వెంకయ్య కుటుంబసభ్యులైన కల్లేటి పెదసైదులు, చినసైదులు, గడగండ్ల లక్ష్మిలు ఈ విషయమై పాలకీడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేయకుండా తాత్సార్యం చేస్తుండటంతో ఇదే విషయమై హుజూర్‌నగర్ సిఐ, కోదాడ డిఎస్పీ, జిల్లా ఎస్పీలకు రిజిస్టర్ పోస్ట్ ద్వారా ఫిర్యాదు చేసినా స్పందన లేకుండా పోయింది. ఇదే విషయంలో న్యాయవాది కాల్వ శ్రీనివాసరావు ద్వారా హుజూర్‌నగర్ కోర్టులో ప్రైవేట్ కేసు వేయగా పరిశీలించిన న్యాయస్థానం పాలకీడు పోలీసులను దక్కన్ సిమెంట్ యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో వివరకు

# బిజెపి ఆధ్వర్యంలో ఎస్ఐకి సన్మానం

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

నేరేడుచర్ల ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన రవీందర్‌నాయక్‌ను బిజెపి పార్టీ ఆధ్వర్యంలో శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఎస్ఐ రవీందర్‌నాయక్‌ను ట్రాఫిక్ సమస్యపై దృష్టి పెట్టాలని, మండలంలోని అన్ని గ్రామాలలో గంజాయి నివారణకు కృషి చేయాలన్నారు. మండల, పట్టణ అధ్యక్షులు పార్దనబోయిన విజయ్, సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బాల వెంకటేశ్వర్లు, కిసాన్‌మోర్చా అధ్యక్షులు తాళ్ల నరేందర్‌రెడ్డి, పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు నాగిరెడ్డి, విజయ్‌రెడ్డి, బిజెపి నాయకులు నాగేశ్వర్‌రావు, సైదులు, నాగిరెడ్డి, సైదిరెడ్డి, చంచల కిరణ్, శంకర్‌రెడ్డి, సురేష్ పాల్గొన్నారు.



# అడుగంటిన భూగర్భ జలాలు, ఎండిపోతున్న వరి పంటలు

**-గ్రామపంచాయతీ ట్యాంకర్‌తో వరి పంటకు నీరందిస్తున్న రైతులు**

**-ఎడమ కాలువకు పదిరోజులు నీటిని విడుదల చేయాలి**

*వేములపల్లి,ఫిబ్రవరి20, ప్రభాతవార్త:*

భూగర్భ జలాలు తగ్గిపోవడంతో మొన్నటి వరకు పుష్కలంగా నీరుపోసిన వ్యవసాయ బోర్లు ఒక్కసారిగా తగ్గిపోవడంతో వరి సాగు చేసిన రైతులు ఆరుగాలం శ్రమించి సాగు చేసిన పంటను కాపాడుకునేందుకు కష్టాలు పడుతూ భగీరథ ప్రయత్నం చేస్తున్నారు. ఒక పక్క విద్యుత్ కోతలు, మరోపక్క భూగర్భజలాలు అడుగటండంతో తీరాచేతికొచ్చిన పంటచేతికి వస్తుందో లేదోనని రైతులు ఆవేదన చెందుతున్నారు. వేములపల్లి మండలం లక్ష్మీదేవి గూడెం గ్రామానికి చెందిన రైతు తాను సాగుచేసిన వరి పంట కోత దశకు చేరుకున్న తరుణంలో పంటకి అవసరమైన నీరులేక పోవడంతో చూస్తూ ఊరుకోలేక గ్రామ పంచాయతీ వాటర్ ట్యాంకర్ సహాయంతో వరి పంటకు నీరందిస్తూ పంటను కాపాడే ప్రయత్నం చేస్తున్నాడు. ప్రభుత్వ పెద్దలు, అధికారులు తక్షణమే స్పందించి నాగార్జున సాగర్ ఎడమ కాలువకు పదిరోజుల పాటు నీటిని విడుదల చేసి, చేతికందెందుకు వచ్చిన పంటలను కాపాడాలని పలువురు రైతులు కోరుకుంటున్నారు.



## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి

**పదవ తరగతి టాలెంట్ టెస్ట్ పేపర్‌ను విడుదల చేసిన ఎస్ఐ**

*మోత్కూర్,ఫిబ్రవరి20, ప్రభాతవార్త:*

భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) మోత్కూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన పదవ తరగతి టాలెంట్ టెస్ట్‌కి ముఖ్యఅతిధిగా మోత్కూర్ ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. విద్యార్థులు రానున్న వార్షిక పరీక్షల్లో భయాన్ని విడనాడి పరీఓలు మంచిగా రాసి భవిష్యత్తులో మంచి లక్ష్యాన్ని చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్ కుమార్, మండల అధ్యక్షులు ఇంజ ప్రశాంత్, సెయింట్ ఆన్స్ ప్రిన్సిపాల్ మరియన్న, సీక్రెట్ హార్ట్ స్కూల్ భాస్కర్, లిటల్ ఫ్లవర్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.




# విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయండి

*మోత్కూర్,ఫిబ్రవరి20, ప్రభాతవార్త:*

బుధవారం మోత్కూర్‌లో విజయసంకల్ప యాత్ర బస్సు యాత్రను జయప్రదం చేయాలని మోత్కూరు బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు పోచం సోమయ్య కోరారు. మంగళవారం గోడపత్రిక విడుదల చేస్తూ భాగ్యలక్ష్మి క్లస్టర్ భోనగిరి నుండి బయలుదేరి బుధవారం సాయంత్రం మోత్కూర్‌కి చేరుకుంటుందని, ఈ యాత్రలో బీజేపీ రాష్ట్ర నాయకులు ఈటల రాజేందర్‌తో పాటు బీజేపీ అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ ముఖ్యఅతిధులుగా పాల్గొననున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు గుజ్జ సోమ నరసయ్య, ఏనుగు జితేందర్ రెడ్డి, పట్టణ బీజేపీ ప్రధాన కార్యదర్శి మరాటి అంజయ్య, పట్టణ ఉపాధ్యక్షులు ఎడ్ల రాము, ఆర్ఎస్ శ్రీనివాస్, రూరల్ మండల ఉపాధ్యక్షులు గుదే మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణం

**-ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి జానారెడ్డి**

**-ఆలయం వద్ద మహాఅన్నదాన కార్యక్రమం**

*పెద్దవూర, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:*

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం చలకుర్తి గ్రామంలో రోడ్డు సుద్దర్యానపల్లె రోడ్డు నందు ఉన్న శ్రీ గోవిందమాంబ సమేత శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 336 ఆరాధన ఉత్సవాలలో భాగంగా మంగళవారం స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కలియుగ దైవం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేం ద్రస్వామి దుష్ట శిక్షణ శిష్ట సంరక్షణ అర్ధం శ్రీమదిర్వాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి శ్రీ ప్రకృతాంబ పరిపూర్ణచార్యులను విశ్వకర్మ దంపతులకు సరస్వతీ నది తీరంలో శ్రీ కీలకనామ సంవత్సర కార్తీక శుద్ధ ద్వాదశి క్రీస్తుశకం 1608వ సంవత్సరంలో జన్మించారని పురాణాలు చెపుతున్నాయి. స్వామి బాహ్య ప్రపంచంలో 85 సంవత్సరాలు గడిపి క్రీస్తుశకం 1693లో ముఖనామ సంవత్సర వైశాఖ శుద్ధ దశమి నాడు సజీవ సమాధి నిష్ట వహించారు. ఆనాడు నుండి ఈనాటి వరకు జగత్ కళ్యాణ కోసం యోగ నిద్ర ముద్రితులై భకా_తదుల నీరజనాలు అందుకున్నారు. సర్వమత సమ్మేళనం ద్యేయంగా కుల మతాలకు అతీతంగా అందరి మన్ననలను పొందారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి మండలం నుంచి వంద సంఖ్యలో భక్తులు హాజరై కళ్యాణాన్ని కనులరా వీక్షించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఉత్సవాలకు మంత్రి కుందూరు జానారెడ్డి, మాజీ జడ్పీవైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి పాల్గొని కళ్యాణాన్ని వీక్షించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రమావత్ శంకర్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు పగడాల నాగరాజు, ఉంగరాల శ్రీనివాస్, బైకానీ లక్ష్మయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబాలకి సేవ చేయడమే తన లక్ష్యం

*పెద్దవూర, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:*

నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం, నీమానాయక్‌తండా గ్రామానికి చెందిన రమావత్ దానియా సోమవారం మరణించారు. బుసిరెడ్డి ఫౌండేషన్ సభ్యులు అంత్యక్రియలకు వచ్చిన బంధువులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఆర్థికంగా ఇబ్బంది ఉన్న నిరుపేద కుటంబాలకి బుసిరెడ్డి ఫౌండేషన్ ఎల్లప్పుడు అన్నదానం చేయడానికి సిద్ధంగా ఉంటుందని బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.






## నూతన సీఐకు బీఆర్ఎస్ఎస్ సన్మానం

*మోత్కూర్,ఫిబ్రవరి20, ప్రభాతవార్త:*



మోత్కూర్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్ స్పెక్టర్(సిఐ)గా నూతన బాధ్యత స్వీకరించిన సిఐ రవిచంద్రెడ్డిని మంగళవారం బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి స్థానిక నాయకులు మారోజు సంపత్, గుంటి సతీష్, సాయి, కౌశిక్, నందు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

*నాగారం,ఫిబ్రవరి20, ప్రభాతవార్త:*



సూర్యాపేట-జనగాం జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన చిర్రబోం ఁన నరేష్ వ్యక్తిగత పని నిమిత్తం సోమవారం బైక్‌పై నాగారం వచ్చి తిరిగి తిరుమలగిరికి వెళు తుం డగా ఫణిగిరి గ్రామ శివారులో ముందు వెళుతున్న ట్రాలీ ఆటో ఒక ్కసారిగా స్లో అవ్వడంతో బైక్ అదుఽ ుతప్పి ట్రాలీ ఆటోను వెను కనుంచి ఢీకొట్టాడు. ఈ ఘటనలో బైక్ నడుపుతున్న నరేష్ ఎగిరి రోడ్డుపై పడిపోవడంతో తలకు, కాళ్లకు తీవ్ర గాయాలైయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని బాధితుడిని చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి తల్లి చిర్రబోయిన యశోధ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకట్ రెడ్డి తెలిపారు.

## ఘనంగా సుపరిపాలన దినోత్సవం

*మోత్కూర్,ఫిబ్రవరి20, ప్రభాతవార్త:*

మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ఆద్యంతం ఆక ట్టుక ఎన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీపిరెడ్డి గోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు అంజయ్య, రాంప్రసాద్, దుర్గాప్రసాద్, రామ్‌రెడ్డి, వెంకటయ్య, వెంకటాచారి, వెంకటేశ్వర్లు, లత, లలితా కుమారి, మంజుల, సైదులు, వెంకన్న, రవి తదితరులు పాల్గొన్నారు



# పాలిటెక్నిక్ విద్యతో ఉజ్వల భవిష్యత్

చందుర్తి, ప్రభాతవార్త.

పాలిటెక్నిక్ విద్యతో ఉజ్వల భవిష్యత్ లభిస్తుందని అగ్రహారం కళాశాల సీనియర్ అధ్యాపకులు శ్రీనివాస్ రెడ్డి, రాజేందర్, దశరథంలు అన్నారు. అగ్రహారం కళాశాలలో పాలిటెక్నిక్ ప్రవేశాలు పొందాలని అగ్రహారం పాలిటెక్నిక్ అధ్యాపకులు చందుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ అందరికీ అందుబాటులో అతి తక్కువ ఖర్చుతో పాలిటెక్నిక్ చదువవచ్చని అన్నారు. పాలిటెక్నిక్ చదివిన విద్యార్థులు నేరుగా బిటెక్ రెండవ సంవత్సరంలో ప్రవేశం పొందవచ్చని అన్నారు. పాలిటెక్నిక్‌లో ప్రవేశం కోసం ఈ నెల 15వ తేదీ నుంచి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందని, ఏప్రిల్ 22వ తేదీ వరకు అపరాధ రుసుము లేకుండా దరఖాస్తు స్వీకరించడం జరుగుతుందని, ప్రిల్ 24వ తేదీ వరకు అపరాధ రుసుముతో దరఖాస్తులు స్వీకరించడం



జరుగుతుంది. 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. పాలిటెక్నిక్ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్, వసతి సౌకర్యాన్ని కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్, కల్పన పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కమిషనర్

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



పట్టణంలో పారిశుద్ధ్య పనులను మంగళవారం మున్సిపల్ కమిషనర్ కట్ల వేణు మాదవ్ పరిశీలించారు. మెయిన్ రోడ్డుల వెంట చెత్తను, ప్లాస్టిక్ వ్యర్థాలను పడేయకుండా తగు చర్యలు తీసుకోవాలని, చెత్తను రోడ్లపై వేసే వారికి జరిమానాలు విధిస్తామని అన్నారు. మెయిన్ రోడ్డు పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పారిశుద్ధ్య సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, శానిటరీ సూపర్ వైజర్ శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

# శ్రద్ధాంజలి పత్రాన్ని అందజేసిన తహశీల్దార్



**సుల్తానాబాద్, ప్రభాతవార్త.** ఇటీవల పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు గుండెపోటుతో మృతి చెందగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిరుదు రాజమల్లుకు శ్రద్ధాంజలి ఘటించి, ఘనంగా నివాళి అర్పించారు. ప్రభుత్వ శాసన సభ నుంచి వచ్చినటువంటి శ్రద్ధాంజలి పత్రాన్ని మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు సతీమణి సుశీల, బిరుదు తన యుడు కోడలు సుల్తానాబాద్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత రాధాకృష్ణ, స్వరూప, బిరుదు సంతోష్ కుటుంబ సభ్యులకు తహశీల్దార్ మధుసూదన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ జడ్పిటిసి మినుపాల స్వరూప ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# అనిల్ కుమార్ యాదవ్‌ను కలిసిన చందుర్తి మండల కాంగ్రెస్ నాయకులు

చందుర్తి, ప్రభాతవార్త.



రాజ్య సభ సభ్యులుగా ఎన్నికైన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్ కుమార్ యాదవ్‌ను చందుర్తి మండల కాంగ్రెస్ నాయకులు మంగళ వారం కలిసి సన్మానించారు. చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్‌తో పాటు మండల నాయ కులు హైదరాబాద్ తరలివెళ్లి అనిల్ కుమార్ యాదవ్ కృతజ్ఞత ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పిటిసి కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధిష్టానం యువకుడైన అనిల్ కుమార్ యాదవ్ ను రాజ్య సభ సభ్యునిగా ఎంపిక చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతపురి బాలు, రహీం, అవారి రమేష్, గంట మల్లేశం, మురళి తదితరులు పాల్గొన్నారు.

# బద్ది పోచమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ది పోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టుకొని భక్తులు బారులు తీరారు. నైవేద్యం వండుకొని బోనం నెత్తిన పెట్టుకొని ఆట పాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకొని, భక్తులు బోనాలు సమర్పించు కున్నారు. బద్ది పోచమ్మకు భక్తులు ఒడి బియ్యం, కల్లు శాఖ పెట్టి మొక్కుల ను తీర్చుకున్నారు. భక్తుల రద్దీతో బద్ది పోచమ్మ ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనానికి 4గంటల సమయం పట్టింది.

# రైతులకు, ప్రజలకు అవగాహన

ముస్తాబాద్, ప్రభాతవార్త.



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర విశ్వ విద్యాలయం వ్యవసాయ కళాశాల పొలస జగిత్యాల వారి ఆధ్వర్యంలో ముస్తాబాద్ మండలం మోహినికుంట గ్రామంలో గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణాత్మక తులనం ప్రిఫరెన్స్ ర్యాంకింగ్ కాలానుగుణ పట్టిక, సీజనల్ క్యాలెండర్ సమస్యల చెట్టు తదితర అంశాలపై ముగ్గులతో చిత్రాలు వేసి, రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమం రైతులతో కలిసి సమావేశం నిర్వహించారు. అగ్రికల్చర్ విద్యార్థులు ప్రియాంక, సంగీతారాణి, శర్వాణి, సాయి హర్షిత రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎఓ వెంకటేష్, గ్రామ పెద్దలు, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు కల్వకుంట్ల శ్రీనివాస రావు, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నారాయణోజు సతీష్, గ్రామ పెద్దలు లింగారెడ్డి, కల్వకుంట్ల ప్రవీణ్ రావు, నల్లగొండమర్కంటి బాల్ చంద్రం, పల్లాటి మల్లేష్, శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షుడు రాజం భూమరాజు, మల్లేష్, పోశయ్య, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆదర్శ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:




గంభీరావుపేట మండలం దమ్మన్నపేట ఆదర్శ పాఠశాల మరియు జూనియర్ కళాశాల 11వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ప్రిన్సిపాల్ బొంది రమేష్ అధ్యక్షతన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. ఇప్పటివరకు పాఠశాల నుండి 23 మంది విద్యార్థులు బాసర ఐఐటీ సీట్లు సాధించారని తెలిపారు. ప్రతి సంవత్సరం పదవ తరగతి, ఇంటర్‌లో వంద శాతం విద్యార్థులు ఉత్తీర్ణత పొందుతున్నారని తెలిపారు. ఉపాధ్యాయ బృంద సహకారంతో ఈ సంవత్సరం పాఠశాల పీఎంకె ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. విద్యార్థుల ఉన్నత అభివృద్ధికి పట్టుదలతో కృషి చేస్తున్న అధ్యాపక బృందాన్ని అభినందించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యా యులు బాల ఎల్లయ్య, చంటి గంగారాం, మనోహార్‌రెడ్డి, పద్మావతి, ఎర్ర సత్య నారాయణ, వర్ధన్‌నాయక్‌లతో పాటు పాఠశాల, కళాశాల ఉపాధ్యాయ, అధ్యాపక బృందం విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు. వార్షికోత్సవం పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. అదేవిధంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఇట్టి వేడుకలలో మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం, నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు తోట ఆగయ్య, సెస్ డైరెక్టర్ గొరినేని నారాయణరావు, మాజీ జడ్పీటీసీ మల్లుగారి నర్సాగౌడ్, ప్రిన్సిపాల్ వెంకటయాదవ్‌తో పాటు విద్యార్థులు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం మల్యాల జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఇదే గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ అర్వం గణేష్ పరీక్ష ప్యాడ్స్, పెన్నులు, ఇతర పరీక్ష సామగ్రిని పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శి రిమాండ్

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** ఫోర్జరీ కేసులో గంభీరావుపేట గ్రామ పంచాయతీ పరిధిలో 2022-23 సంవత్సరంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన సయ్యద్ మజీద్‌ను మంగళవారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై రామోహన్ తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగియై ఉండి మజీద్ రికార్డులు ఫోర్జరీ చేసి ఇంటి నంబర్ 4-1-100కు అదనంగా ఇంటి నంబర్ కేటాయించి, లేనినంబర్ సృష్టించి రికార్డులు తారుమారు చేసినట్లు తెలిపారు. పైనలకు ఆశపడి కార్యదర్శి నేరపూరితమైన ఫోర్జరీ చర్యలకు పాల్పడినట్లు వివరించారు. విచారణ అనంతరం పంచాయతీ కార్యదర్శిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

# స్వయం ఉపాధి రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

స్వయం ఉపాధి రుణాలు ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పిలుపునిచ్చారు. మంగళవారం సహకార బ్యాంక్ సహకారంతో రూ. 9లక్షల 24వేల రూపాయలతో మంజూరాయిన స్వీప్ప కార్లను లబ్దిదారులను అందచేశారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు తోట ఆగయ్య, సెస్ డైరెక్టర్ గొరినేని నారాయణరావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన వైటిపిఎస్ ప్రజాభిప్రాయ సేకరణ

**70శాతం ఉద్యోగాలు.. స్థానికులకే ఇవ్వాలి**

**థర్మల్‌ప్లాంట్ ఏర్పాటుకు రెండో విడత ప్రజల సమ్మతి**



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** 4వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా మిర్యాలగూడ నియోజకవర్గంలోని దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద నిర్మిస్తున్న థర్మల్ విద్యుత్ కేంద్ర ఏర్పాటుపై రెండో విడత జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ మంగళవారం ప్రశాంతంగా ముగిసింది. యాదాద్రి మెగా అల్ట్రా సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్‌ప్లాంట్ నిర్మాణానికి అరు నెలల క్రితం తొలి విడుత ప్రజాభిప్రాయ సేకరణ ముగిసినా కేంద్ర పర్యావరణశాఖ నుండి అనుమతులు మంజూరు కాలేదు. సుమారు 36 వేల కోట్ల రూపాయలతో నిర్మాణం జరుపుకుంటున్న యాదాద్రి పవర్ ప్రాజెక్ట్‌లో 70శాతం పనులు పూర్తయిన నేపథ్యంలో..కొందరూ భూ నిర్వాస్థితులు పూర్తిస్థాయి పరిహారం అందలేదని, ఉద్యోగ నియామకాలపై స్పష్టత కోరడంతో పాటు విశాఖ, ముంబైకి చెందిన స్వచ్ఛంద సంస్థలు కాలుష్య నియంత్రణ చర్యలపై కేంద్రానికి పిర్యాదు చేశారు. దీంతో తిరిగి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలంటూ కేంద్ర తెలంగాణ జెన్కో అధికారులను అదేశించగా, మంగళవారం జెన్కో సిఎండి రిజ్వి, జిల్లా కలెక్టర్ హరిచందనదాసరిల సమక్షంలో ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. అనంతరం కలెక్టర్ హరిచందన మాట్లాడుతూ థర్మల్ విద్యుత్ కేంద్రం ఏర్పాటు సందర్భంగా పర్యావరణంపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని, ప్రజల నుండి విజ్ఞాపనలు స్వీకరించి ప్రభుత్వానికి నివేదికను పంపిస్తామన్నారు. ప్లాంట్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాలు, వినియోగించే బొగ్గు, నీటి వనరులు, కాలుష్య నివారణ చర్యల గురించి జెన్కో డైరెక్టర్ అజయ్‌కుమార్ ప్రజలకు వివరించారు. అనంతరం జరిగిన చర్చల్లో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) మాట్లాడుతూ వేలాదిమందికి ఉపాధి కల్పించే పవర్ ప్లాంట్ దేవాలయం లాంటిదని, సంస్థలో 70శాతం ఉద్యోగాలు స్థానికులకే అవకాశం కల్పించాలన్నారు. పరిసర గ్రామాలను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. పంట పొలాలు, ప్రజలు కాలుష్యం భారిన పడకుండా అధునాతన టెక్నాలజీని ఉపయోగించాలన్నారు. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధి కోసం సిఎం కెసిఅర్ చొరవతో వైటిపిఎస్‌తో పాటు, ఎన్‌టిపిసి కోసం కూడా మరో 1600 ఎకరాల భూమిని అదనంగా సేకరించడం జరిగిందన్నారు. అనంతరం ఎన్టిపిసి అసక్తి చూపకపోవడంతో అ రైతులకు పరిహారం అందలేదన్నారు. కాబట్టి రైతుల భూములను తిరిగి వారికే అప్పగించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ ప్లాంట్ నిర్మాణం అనుకున్న సమయానికి పూర్తి చేయకపోవడం వలన వేల కోట్ల రూపాయల ప్రజాధనం వృధావుతుందన్నారు. ప్లాంట్‌కు పది కిమీటర్ల పరిధిలో ఉన్న గ్రామాలను రేడియేషన్, కాలుష్య ప్రభావిత గ్రామాలుగా గుర్తించి పర్యావరణ సమతుల్యతకు విరివిగా మొక్కలు పెంచాలన్నారు. వీరితో పాటు పలు







గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, పర్యావరణవేత్తలు మొత్తం 48మంది తమ అభిప్రాయాలను వ్యక్తపరచగా మరో 22 మంది లిఖితపూర్వకంగా తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాసులు, కాలుష్య నియంత్రణ మండలి అధికారి సురేష్, అర్డీఓ చెన్నయ్య, ఎన్జీవో ప్రతినిధులు, డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, రాష్ట్ర నాయకులు స్కైలాబ్‌నాయక్, గాయం ఉపేందర్‌రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ చల్లా అంజిరెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్లు పురుషోత్తంరెడ్డి, ఎం.రామకృష్ట తదితరులు పాల్గొన్నారు.

### పోలీసుల అత్యుత్సాహం:

ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా సుమారు 700 మంది పోలీసులతో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. స్థానికంగా ఎలాంటి వ్యతిరేక లేకపోయినా భారీగా ఉన్న ఖాళీలను చూసి జనాలు అవాక్కయ్యారు. సభా ప్రాంగణానికి వచ్చే ప్రతి ఒక్కరిని అధార్‌కార్డు చూపాలంటూ కోరడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. ప్రజాభిప్రాయ సేకరణ జరిగే చోటుకు 6కిలోమీటర్ల దూరంలో ఉన్న దామరచర్ల మండల కేంద్రంలో షాపులను మూసివేయించడం పోలీసుల అత్యుత్సాహానికి నిదర్శనంగా ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయాన్ని మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు సైతంలో సభలో ప్రస్తావించడం గమనార్హం. ఎట్టకేలకు ప్రశాంతంగా ముగిసిన ప్రజాభిప్రాయ సేకరణలో అమోద ముద్ర లభించడంతో ఇకనైనా ప్లాంట్ నిర్మాణ పనులు వేగంగా పూర్తి అవుతుందని ప్రజలు అశాభావం వ్యక్తం చేస్తున్నారు.



## హత్యాయత్నం కేసులో ముగ్గురికి మూడు సంవత్సరాల జైలు, రూ.5 వేల జరిమానా

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

హత్యాయత్నం కేసులో ముగ్గురికి మూడు సంవత్సరాల జైలుశిక్ష, రూ.5వేల జరిమానా విధిస్తూ హుజూర్‌నగర్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి జిట్టా శ్యాంకుమార్ మంగళవారం తీర్పు ఇచ్చారు. కేసు వివరాల్లోకి వెళితే చింతలపాలెం మండలం దొండపాడు గ్రామానికి చెందిన మురిని రాంరెడ్డి కుటుంబానికి అలాగే గోపిరెడ్డి నాగకృష్ణారెడ్డి కుటుంబానికి మద్య పాత కక్షలు ఉన్నాయి. ఈ విషయంలో 2017వ సంవత్సరం ఏప్రిల్ 28నరాత్రి 10గంటల సమయంలో రాంరెడ్డి తమ్ముడైన సుబ్బా రెడ్డి తన షాప్‌ను మూసి ఇంటికి వెళుతున్న సమయంలో మార్గమద్యలో గోపిరెడ్డి నాగకృష్ణరెడ్డి, ఓబుల్‌రెడ్డి, పిల్లి వెంకటరెడ్డిలు మారణాయుధాలతో దాడి చేసి హత్య చేసేందుకు ప్రయత్నించగా తీవ్ర గాయాలపాలై సుబ్బారెడ్డిని ఆస్పత్రిలో చేర్పించి బాధితుని సోదరుడు రాంరెడ్డి చింతలపాలెం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో అప్పటి ఏఎస్ఐ నర్సిరెడ్డి నిందితులపై కేసు నమోదు చేయగా ఎస్ఐ పరమేష్ దర్యాప్తు చేసి నిందితులపై చార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఈ కేసు విషయంలో నేడు హుజూర్‌నగర్ అసిస్టెంట్ స్పెషల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్ నిందితులు ఒక్కొక్కరికి 3 సంవత్సరాల జైలుశిక్షతో పాటు రూ.5వేల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. కేసులో ప్రాసిక్యూషన్ తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్ వాదనలు వినిపించారు.

## ఏసిబి వలలో మరో అవినీతి జలగ

**రూ.5వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన పంచాయితీరాజ్ ఏఈ రంగరాజు**



**చింతలపాలెం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎంతో మంది అవినీతి అధికారులు పట్టుబడి జైలుపాలవుతునా్న అవినీతి అధికారుల తీరులో మాత్రం ఎటువంటి మార్పు లేదు అనటానికి ఉదాహరణ ఏసిబికి పట్టుబడిన మేళ్లచెరువు పంచాయితీరాజ్ ఏఈ రంగరాజు సంఘటనే నిదర్శనం. ప్రభుత్వం ఇస్తున్న లక్షలాది రూపాయల వేతనం చాలక ఎంతో మంది అధికారులు పనులు చేయడం కోసం అవినీతికి పాల్పడుతూ ప్రజలను, ప్రజాప్రతినిధులను వేధిస్తున్న సంఘటనలు ఆగడం లేదు. మేళ్లచెరువు మండలం కప్పలకుంట తండాకు చెందిన ధరావత్ కృష్ణ పంచాయతీరాజ్ విభాగం కింద పనులు చేసి ఆ పనులకు ఎంబి రికార్డ్ చేయమని మేళ్లచెరువు పంచాయితీరాజ్ ఏఈ రంగరాజు ను సంప్రదించగా రూ.5వేలు డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు కృష్ణ ఏసిబి అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఈ క్రమంలో మంగళవారం కృష్ణ ఏఈ రంగరాజుకు రూ.5వేలు ఇస్తుండగా అవినీతి నిరోధకశాఖ అధికారులు వలపన్ని పట్టుకొని కేసు నమోదు చేశారు.

# గురుకులాల పని తీరుపై సమీక్షించండి: ఎమ్మెల్సీ కవిత






**అస్మిత కుటుంబ సభ్యులను పరామర్శించిన కవిత**

మోతె, 20ఫిబ్రవరి, ప్రభాతవార్త:

గురుకుల పాఠశాలల్లో విద్యార్థినిలు వరుస ఆత్మహత్యలు కలచివేస్తున్నాయని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంగళవారం మండల పరిధిలోని బుర్కచర్ల గ్రామంలో మూడురోజుల క్రితం ఇమ్మాంపేట ఎస్సీ గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న అస్మిత ఆత్మహత్యకు పాల్పడగా, వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ కవిత పరామర్శించి ఓదార్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే దీనిపై దృష్టి సారించి గురుకుల పాఠశాలల పని తీరుపై సమీక్షించి ఆడబిడ్డల ప్రాణాలను కాపాడాలని చేతులు జోడించి విజ్ఞప్తి చేశారు. పరీక్షల సమయం కాబట్టి విద్యార్థుల మానసిక ఒత్తిడికి తగ్గించేందుకు విద్యార్థులకు కౌన్సిలింగ్ సంఖ్యను పెంచాలని సూచించారు. గురుకుల పాఠశాలల్లో ఎం జరుగుతుందో తెలుసుకుని దానిపై సమీక్ష చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశడారు. పదవ తరగతి విద్యార్థులు పరీక్షల ఒత్తిడితో ఉన్నారా అనేది కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలని అన్నారు. గురుకులాలను ఏర్పాటు చేసి లక్షలాది మంది పిల్లలను చదివిస్తున్న నేపథ్యంలో ఇలాంటి వరుస సంఘటనలు జరుగుతుంటే ఆంధోళన కలిగిస్తుందని అన్నారు. ప్రస్తుతం విద్యాశాఖకు పూర్తి స్థాయి మంత్రి లేరని, కాబట్టి సమీక్ష చేయడానికి స్వయంగా ముఖ్యమంత్రే చొరవ తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు మార్కులు,ర్యాంకులు అంటూ ఒత్తిడికి గురిచేయవద్దన్నారు. విద్యార్థినిల ఆత్మహత్యల సంఘటనలో దర్యాప్తు ముందుకు సాగడం లేదని ఆక్షేపించారు. భువనగిరి ఘటనతోపాటు ఇమాంపేట హాస్టల్ విద్యార్థుల ఆత్మహత్యలపై సమగ్ర దర్యాప్తు జరిపించడానికి కమిటిని నియమించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యపూరిత వైఖరిని విడనాడాలని స్పష్టం చేశారు. పరీక్షలు సమీపిస్తున్న ఇలాంటి సమయంలో విద్యాశాఖకు పూర్తి స్థాయి మంత్రి లేకపోడం శోచనీయం అని విమర్శించారు. తక్షణమే విద్యాశాఖకు మంత్రిని నియమించే దిశగా సిఎం చొరవ చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్, మాజి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శీలం సైదులు యాదవ్, ఎంపిటిసిలు,మాజి సర్పంచులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.